TGTEL/25/A0784

# నేటి ప్రభాత సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

9100900918
9100900931

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | బుధవారం | 09 - 07- 2025 | సంపుటి : 1 | సంచిక : 37 | పేజీలు : 8 | వెల : 4/-

# కేవలం నోటీసులేనా! చర్యలుంటాయా?




- అనుమతులు లేని ఫామ్‌హౌస్‌లకు నోటీసులు
- 'నేటి ప్రభాత సూర్య' కథనానికి స్పందన
- నోటీసులతో అక్రమ కట్టడాలు ఆగవ్
- కఠిన చర్యలతోనే అడ్డుకట్ట స్థానికులు కోరుతున్నది ఇదే

2 లో..

## సకాలంలో యూరియా ఇవ్వండి

- తెలంగాణ కోటా పెంచండి
- అవసరానికి తగ్గట్టు ఇవ్వడం లేదు
- కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు రేవంత్ రెడ్డి వినతి



(నేటి ప్రభాత సూర్య- ఢిల్లీ బ్యూరో): తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జెపి నడ్డాను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కోరారు. మంగళవారం ఢిల్లీ లోని కేంద్రమంత్రి అధికారిక నివాసంలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ విజ్ఞప్తి చేశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని నడ్డా దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు చేరి, సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నుల దేశీయ యూరియా,

మిగతా 2వ పేజీలో..

## బీసీ బిల్లు ఆమోదించాలి

- లేకపోతే రైలు చక్రం కదలదు
- కేంద్రానికి ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక



(నేటి ప్రభాత సూర్య -పొలిటికల్ బ్యూరో) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఒక్క రైలు చక్రాన్ని కూడా ముందుకు కదలని వ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై మంగళవారం ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న మోసానికి నిరసనగా, బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన

మిగతా 2వ పేజీలో..

# తోక ముడిచి పారిపోయిన రేవంత్

- బురదజల్లడం.. పారిపోవడం సీఎంకు అలవాటే
- కనీసం మంత్రులు చర్చకు వచ్చిన సై.. ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- చర్చ రెఢీయే,, అసెంబ్లీకి కేసీఆర్ రావాలి : మల్లు భట్టి విక్రమార్క
- అసెంబ్లీకి రా.. రోడ్డుపై రాద్ధాంతమెందుకు : మంత్రి సీతక్క

(నేటి ప్రభాత సూర్య -పొలిటికల్ బ్యూరో) తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో సవాళ్ల పర్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రైతు సమస్యలపై చర్చకు సిద్ధమా అన్న సీఎం రేవంత్ రెడ్డి సవాల్ ప్రతి చర్చకు సై అంటూ ప్రతి రోజు కేటీఆర్ ప్రతి సవాళ్లు దిగుతుంటే ఈ సవాళ్లకు రాష్ట్ర మంత్రులు కూడా కౌంటర్ విసిరుతున్నారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రులు భగ్గుమన్నారు. రైతు సమస్యలపై చర్చిద్దాం రమ్మంటే సీఎం రేవంత్ రెడ్డి తొక ముడిచి తప్పించుకొని ఢిల్లీకి పారిపోయాడని కేటీఆర్ విమర్శించారు. సవాల్ విసరడం, బురదజల్లడం,పారిపోవడం సీఎంకు మొదటి నుంచి అలవాటే, నువ్వు రాకుంటే నీ మంత్రిని చర్చకు పంపినా నేను సిద్ధం అని పేర్కొన్నారు. దీంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సవాల్ చేస్తూ రంగంలోకి దిగారు. లెక్కలతో సహావస్తాం అసెంబ్లీకి కేసీఆర్‌ను పంపు అని మల్లు భట్టి విక్రమార్క ప్రతి సవాల్ విసిరారు. అవినీతి అని రోడ్డెక్కి విమర్శించడం కాదు అసెంబ్లీకి రా అని కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి సీతక్క కూడా సవాల్ విసిరారు. దీంతో మరోసారి కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్న వార్ మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది.

### తోకముడిచి పారిపోయాడు

- కనీసం నీ మంత్రికైనా పంపు
- నేను చర్చకు సిద్ధం
- రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్



రైతాంగ సమస్యలపై చర్చకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముచ్చటపడితే తాను చర్చకు సిద్ధమయ్యాయని కానీ ఇపుడు చర్చిద్దాం రమ్మంటే తొక ముడిచి తప్పించుకొని ఢిల్లీకి పారిపోయినవెందుకు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సవాల్ విసరడం.. బురదజల్లడం.. పారిపోవడం నీకు మొదటి నుంచి అలవాటే, నువ్వు రాకుంటే నీ మంత్రినైనా పంపు చర్చకు సిద్ధం.. అంటూ ఆయన సవాల్ విసిరారు. మంగళవారం రైతు సమస్యలపై చర్చించేందుకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు

మిగతా 2లో..

### సవాల్ కు మేం సిద్ధమే

- కానీ చర్చకు కేసీఆర్ రావాలి
- కేటీఆర్‌కు మల్లు ఘాటూ కౌంటర్



కేటీఆర్ చేసిన సవాళ్లపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తాము చేసిన సవాల్కు సిద్ధమేనని, కాకపోతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్


మిగతా 2లో..

### దమ్ముంటే అసెంబ్లీకి రా... రోడ్డుపై రాద్ధాంతం ఎందుకు



మంత్రి సీతక్క ప్రభుత్వం తప్పులు చేసిందని అనిపిస్తే అసెంబ్లీలో నిలదీయాలని, అంతేగానీ రోడ్ల మీదకు రావొద్దని కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా

మిగతా 2లో..




### కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ


3 లో..



### దమ్ముంటే ఫాతిమా కాలేజీపై చర్యకు దిగు

- లీగల్ టీమ్‌తో హైకోర్టులో కొట్లాడాలి
- బిజెపి అధ్యక్షుడు రామచంద్రకు రాజాసింగ్ సవాల్

3 లో..



### మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

- నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

3 లో..



### అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
- ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి
- కారులో మంటలుచెలరేగడంతో నలుగురి దేహాలు బుగ్గి

2 లో..



### భద్రాచలం ఇవో రమాదేవిపై ఎపిలో దాడి

- పురుషోత్తమపట్నం భూ ఆక్రమణదారుల ముష్కర దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

2 లో..

## హౌసింగ్ బోర్డుకు కాసుల పంట

- ఒక్క రోజే ఏకంగా రూ.8.97 కోట్లు ఆదాయం
- నల్గొండ - దేవరకొండ రహదారి హౌసింగ్ ప్లాట్లకు
- భారీ డిమాండ్ ... చదరపు గజం రూ.15 వేలు



(నేటి ప్రభాత సూర్య- జనరల్ బ్యూరో) తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ కు కాసుల వర్షం కురిసింది. తన ప్లాట్ల వేలంలో హౌసింగ్ బోర్డ్ కోట్లను అర్జిస్తోంది. తాజాగా నల్గొండ - దేవరకొండ రహదారిపై ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీలోని హెచ్ఐజీ, ఎంఐజీ ప్లాట్లు మంగళవారం జరిగిన వేలం పాటలో ఊహించని రీతిలో హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. మొత్తం 27 ప్లాట్లకు నోటిఫికేషన్ జారీ చేయగా.. వాటిలో 21 ప్లాట్లు కొనుగోలుదారులను ఆకర్షించాయి. ఈ విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు ఏకంగా రూ.8.97 కోట్లు ఆదాయం సమకూరింది. వేలంలో ప్రతి ప్లాటు దాని కనీస ధర కంటే అధిక ధరకే విక్రయించడం విశేషం. ఇది నల్గొండలో రియల్ ఎస్టేట్ రంగానికి పెరుగుతున్న డిమాండ్‌ను స్పష్టం చేస్తోంది.

**ఊపందుకున్న రియల్ ఎస్టేట్.. అంచనాలను మించిన ధరలు..**

హెచ్ఐజీ ప్లాట్లకు చదరపు గజానికి రూ.15వేలు, ఎంఐజీ ప్లాట్లకు రూ.13వేలు కనీస ధరగా నిర్దేశించినప్పటికీ.. కొన్ని ప్లాట్లు దాదాపు రెట్టింపు

మిగతా 2వ పేజీలో..

## బీజేపీ కొత్త సారధికి అనేక సవాళ్లు

**పార్టీ పదవుల పంపకాలపై కసరత్తు**



నేటి ప్రభాకర్ సూర్య - తెలంగాణ బ్యూరో : ఊరించి ఊరించి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ఎంపిక చేసింది. కొత్త అధ్యక్షుడు రంగంలోకి దిగిపోయారు. కానీ ఆయనకు అనేక సవాళ్లు పార్టీలోనే స్వాగతం పలుకుతున్నాయి. రామచందర్ రావు ఇప్పటికీ ఇప్పుడు.. ఎన్నికలకు సన్నద్ధం అవ్వాల్సిన పరిస్థితి లేదు. టికెట్స్ పెంచాల్సిన టెన్షన్ లేదు. కానీ పార్టీలో అసలైన పదవుల పంపకం మాత్రం స్వాగతం పలుకుతోంది. కొత్త అధ్యక్షుడు నియామకం పూర్తి అయింది కాబట్టి... ఇక త్వరలోనే పూర్తి స్థాయి జిల్లా కమిటీల నియామకం జరగబోతోంది. ఆ కొత్త కమిటీలతో తన సొంత టీమ్ను సిద్ధం చేసుకోవాలనుకుంటున్నారట రామచంద్రరావు. అటు రాష్ట్ర కమిటీని కూడా వీలైనంత త్వరగానే ప్రకటిస్తారన్న టాక్ నడుస్తోంది పార్టీవర్గాల్లో. సాధారణంగా బీజేపీ రాష్ట్ర కమిటీ తక్కువ సంఖ్యతో ఉంటుంది. మొహమాటాలు, వర్గాలను సంతృప్తి పరచాలన్న కారణాలతో జంబోకు ఛాన్స్ ఉండదు. అలాగని తక్కువ పోస్టులతో అందరినీ సంతృప్తి పరచడం అంత తేలిక కాదు. ఇదే ఇప్పుడు కొత్త అధ్యక్షుడికి కత్తిమీద సాము కాబోతోందని చెప్పుకుంటున్నాయి పార్టీ వర్గాలు. ఇటు రాష్ట్రంలో పార్టీ విస్తరిస్తోంది. 40 లక్షల సభ్యత్వంతో 34 వేల మంది క్రియా శీలక సభ్యులతో, 20 మంది ప్రజా ప్రతినిధులతో

మిగతా 2వ పేజీలో..



## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
- ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి
- కారులో మంటలుచెలరేగడంతో నలుగురి దేహాలు బుగ్గి

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహనమయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో దంపతులు, వారి ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు. మృతులు హైదరాబాద్‌లోని తిరుమలగిరికి చెందినవారుగా గుర్తించారు. స్థానిక జూపిటర్ కాలనీకి చెందిన బెజిగం శ్రీవెంకట్(40), కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూకు చెందిన చొల్లేటి తేజస్విని(36)కి 2013లో వివాహమైంది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీరికి సిద్ధా(9), మృదా(7) అనే ఇద్దరు పిల్లలున్నారు. మూడున్నరేళ్ల కిందట శ్రీవెంకట్ ఉద్యోగరీత్యా అమెరికాలోని డాలస్ వెళ్లారు. ఇటీవల సెలవులు రావడంతో శ్రీవెంకట్ కుటుంబం అట్లాంటా వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున శ్రీవెంకట్, తేజస్వినిలు తమ పిల్లలతో కలిసి కారులో డాలస్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గ్రీన్‌కౌంటీ వద్దకు రాగానే ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన మినీ ట్రక్కు వెంకట్ కారును ఢీకొంది.కారులో మంటలు చెలరేగడంతో మృతదేహాలు బూడిదైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాద స్థలంలో శ్రీవెంకట్ కుమారుడు సిద్ధార్థ పాఠశాల ఐడీ కార్డు లభ్యమైంది. దీని ఆధారంగా పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా శ్రీవెంకట్ చిరునామా దొరికింది. ఆయన నివాసానికి వెళ్లగా తాళం వేసి ఉంది. నలుగురూ అట్లాంటాలోని దీపిక ఇంటికి వెళ్లినట్లు తెలుసుకుని ఆమెకు సమాచారం ఇచ్చారు. ప్రమాద స్థలంలో సిద్ధార్థ మృతదేహంలో కొంత భాగం లభ్యమైంది. పోలీసులు డీఎన్ఏ నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.

## భద్రాచలం ఇవో రమాదేవిపై ఎపిలో దాడి


- పురుషోత్తమపట్నం భూ ఆక్రమణదారుల ముష్కర దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

**భద్రాచలం- నేటి ప్రభాత సూర్య :**

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా ఆమెను ముటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని పురుషోత్తపట్నంలో ఉన్న ఆలయ భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి వెళ్లారు. దీంతో ఆమెపై గ్రామస్థులు దాడి చేశారు. ఈవోతో పాటు ఆలయ సిబ్బందిపైనా ఆక్రమణదారులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన ఈవోను ఆలయ సిబ్బంది భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమెతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినీల్ అస్వస్థతకు గురికావడంతో అతడికి కూడా చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వాళ్లిద్దరూ కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన 889 ఎకరాల భూమి ఉంది. చాలా కాలంగా ఇది ఆక్రమణలకు గురి అయింది. ఈ వ్యవహారంలో ఏపీ హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి దేవస్థానానికి పట్టాదారు పాసు పుస్తకాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో నిర్మాణాలు చేపట్టవద్దని అడ్డుకునేందుకు వెళ్లిన ఈవోతో పాటు ఆలయ సిబ్బందిపై గ్రామస్థులు కర్రలతో దాడి చేశారు. ఆలయ ఈవోపై దాడిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఖండించారు. దేవస్థాన భూముల ఆక్రమణలపై అడిగేందుకు వెళితే దాడి చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## బీజేపీ కొత్త సారథికి అనేక సవాళ్లు


మొదటిపేజీ తరువాయి..



గతం కన్నా బలంగా ఉంది. దీంతో పార్టీ పదవులు ఆశిస్తున్న వారి సంఖ్య కూడా భారీగానే ఉంది. పాత కమిటీలో 8 మంది ఉపాధ్య క్షులు, 8 మంది కార్యదర్శులు, ఐదుగురు ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి ఉన్నారు. వీరికి అదనంగా ఒకరిద్దరికి అవకాశం ఇవ్వాలని అడిగినా అప్పట్లో నో చెప్పింది కేంద్ర పార్టీ. దీంతో ఈసారి కూడా అదే సంఖ్యతో సర్దుకు పొమ్మంటారా? లేక కాస్త సడలింపులు ఇస్తారా అని ఆసక్తిగా చూస్తున్నాయి రాష్ట్ర బీజేపీ వర్గాలు. మరోవైపు పార్టీ పదవులకోసం ఆశావహులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. మరీ ముఖ్యంగా రాష్ట్ర కమిటీలో చోటు కోసం పైరవీలు జోరందుకున్నాయట. అధ్యక్షుడి తర్వాత పార్టీలో ప్రధాన కార్యదర్శి పోస్ట్ పవర్ ఫుల్. అందుకే దాని మీదే ఎక్కువ మంది కన్నేసినట్టు సమాచారం. దీంతో ప్రధాన కార్యదర్శి పోస్ట్ పాటు మిగతా పదవులు ఎవరిని కలిస్తే వస్తాయంటూ ఆరా తీసేవారి సంఖ్య పెరిగిపోతోందట తెలంగాణ బీజేపీలో. పార్టీ పెద్దలతో పాటు.. ఆర్ఎస్ఎస్ ముఖ్యులను కూడా కలిసి కొందరు మనసులో మాట చెప్పుకుంటున్నారట. సునీల్ బన్సల్, అభయ్ పాటిల్ ముందు తమ దరఖాస్తులను పెడుతున్నట్టు సమాచారం. దీంతో కమిటీ వేసుకోవడం రామచంద్రరావుకు కత్తిమీద సామేనన్న అభిప్రాయం బలపడుతోంది. పదవుల పంచాయితీలో అందరినీ మెప్పించి ఒప్పించి తన టీమ్ ఆయన ఎలా తయారు చేసుకుంటారోనని చర్చ జరుగుతోంది.

# కేవలం నోటీసులేనా! చర్యలు ఉంటాయా?

- అనుమతులు లేని ఫామ్‌హౌస్‌లకు నోటీసులు
- 'నేటి ప్రభాత సూర్య' కథనానికి స్పందన
- నోటీసులతో అక్రమ కట్టడాలు ఆగవ్
- కఠిన చర్యలతోనే అడ్డుకట్ట
- స్థానికులు కోరుతున్నది ఇదే







**పెద్ద అంబర్ పేట్-నేటి ప్రభాత సూర్య:**

పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధిలో అక్రమంగా నిర్మాణాలు కొనసాగుతున్న ఫామ్ హౌస్ లపై ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు చర్యలకు దిగారు. పెద్ద అంబర్పేట మున్సిపల్ పరిధిలోని పసుమములో అక్రమంగా నిర్మాణం అవుతున్న ఫామ్ హౌస్ లకు నోటీసులు జారీ చేశారు. అయితే ఇక్కడే మున్సిపల్ శాఖ అధికారులు తీరుపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కూడా వివిధ పత్రికల్లో కథనాలు రావడంతో అక్రమంగా నిర్మిస్తున్న ఫామ్ హౌస్ లకు నోటీసులు జారీ చేశారే గాని వాటిపై కఠిన చర్యలు తీసుకోలేదు. ఈ క్రమంలోనే మళ్లీ పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధిలో యదేచ్ఛగా అక్రమంగా ఫామ్ హౌస్ లో నిర్మాణం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోని నేటి ప్రభాత సూర్య ప్రతినిధి బృందం చేసిన ఇన్వెస్టిగేషన్ రిపోర్టింగ్ లో అనేక ఫామ్ హౌస్ లో అక్రమ నిర్మాణాలు బయటికి వచ్చాయి. ఈ క్రమంలోని నేటి ప్రభాత సూర్య లో... ,,నేను ఎమ్మెల్యే మనిషిని.. నన్ను అడ్డుకోవడానికి వీల్లేదు,... అన్న శీర్షికతో కథనం ప్రచురించాం. ఈ నేపథ్యంలో అక్రమ ఫామ్ హౌస్ లపై చర్యలకు దిగిన మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫామ్ హౌస్ లు అక్రమంగా నిర్మించారని తేలితే కఠిన చర్యలు ఉంటాయా లేదా నోటీసులతోనే సరిపోతుతారా అన్నది ఇప్పుడు సందేహం వ్యక్తం అవుతుంది. కారణం గతంలో కూడా ఇలాంటి ఫామ్ హౌస్ లకు రెండు మూడు సార్లు నోటీసులు జారీ చేసి ఆ తరువాత మున్సిపల్ అధికారులు మౌనం దాల్చిన పరిస్థితి. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు కూడా చర్యలు ఉంటాయా కేవలం నోటీసులు ఇచ్చి సరిపుచ్చుతారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కేవలం నోటీసులే కాకుండా ఈ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే మున్సిపల్ అధికారుల చిత్తశుద్ధి నిరూపితం అవుతుంది.




## తోకముడిచి పారిపోయాడు

మొదటిపేజీ తరువాయి..

వెళ్లే ముందు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రచ్చ చేయటమే తెలుసు. చర్చ చేయటం రాదని కేటీఆర్ విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కి రావాలని తాను సవాల్ చేస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రైతులపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి కోసం తాను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వేచి చూస్తున్నానని స్పష్టం చేశారు. తనతో చర్చకు రాకుండా.. రేవంత్‌రెడ్డి ఢిల్లీకి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. తాను చెప్పినట్లుగానే చర్చకు వచ్చానని.. రేవంత్‌రెడ్డి ఎక్కడంటూ మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. ఈ క్రమంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్.. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పరార్ అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని అన్నారు. చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్‌రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లింది యూరియా బస్తాల కోసం కాదని చెప్పుకొచ్చారు. ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవి కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసునని విమర్శించారు. ఏ బేసిన్ ఎక్కడుందో కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు అని షాకింగ్ కామెంట్స్ చేశారు. రేవంత్‌రెడ్డి గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్లను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు మాజీ మంత్రి



కేటీఆర్. నాలుగు రోజులు మోసాలు చేసి రేవంత్ తప్పించుకోవచ్చు... కానీ ప్రజలు క్షమించరని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. సవాల్ విసిరి మాట తప్పటం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని సెటైర్లు గుప్పించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాట తప్పారని ఎద్దేవా చేశారు. తనతో చర్చకు మంత్రులను అయినా పంపుతారనుకున్నానని కానీ వారు కూడా రాలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై మళ్లీ ఎప్పుడైనా చర్చకు పిలిచినా రేవంత్‌రెడ్డితో మాట్లాడటానికి తాను సిద్ధమేనని ఛాలెంజ్ చేశారు. ప్లేస్, టైం రేవంత్‌రెడ్డి డిసైడ్ చేయాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్‌రెడ్డి స్థాయికి తాము చాలని... కేసీఆర్ అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు ఇస్తామని అన్నారని... బాండ్ పేపర్లు కూడా రాసి ఇచ్చారని.. వాటిని ఎందుకు పూర్తిగా ఇవ్వడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## సవాల్ కు మేం సిద్ధమే

మొదటిపేజీ తరువాయి..

శాసనసభకు వచ్చి చర్చకు సిద్ధంగా కావాలన్నారు. ప్రజల పట్ల ఏ మాత్రం నిబద్ధత ఉన్నా మాజీ సీఎం కేసీఆర్ శాసనసభకు రావాలని, తాము కూడా లెక్కలతో సహా వస్తామని, శాసనసభలోనే తేల్చుకుందామన్నారు మల్లు భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' ఒక పెద్ద మనిషి హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కి వచ్చి సవాళ్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చెప్పింది ఏంటి. నీకు అర్థం అయ్యింది ఏంటి. ముఖ్యమంత్రి గత మాజీ ముఖ్యమంత్రిని రమ్మని సవాల్ విసిరితే ఆయన్ను రానివ్వడం లేదు. సీఎం సవాల్ ను జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలవాలి. కేసీఆర్ ను రమ్మంటే ఆయన్ను రానివ్వకుండా ప్రెస్ క్లబ్ ఎవరో వచ్చి సవాళ్లు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రెసక్లబ్ కు రమ్మంటావా, ముఖ్యమంత్రి రేవంత్.. మాజీ ముఖ్యమంత్రిని చర్చకు రమ్మని స్పష్టంగా చెప్పారు.. ముఖ్యమంత్రికి ఏ బేసిన్ గురించి తెలియదు. మళ్ళీ ఛాలెంజ్ చేస్తున్నా. గోదావరి.. కృష్ణా జలాలు.. బేసిన్ గురించి.. ప్రజలకు తెలిద్ద జేయడానికి చర్చించడానికి సిద్ధం. అసెంబ్లీలో చర్చకు మాజీ ముఖ్యమంత్రి రావాలి' అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## దమ్ముంటే అసెంబ్లీకి రా... రోడ్డుపై రాద్ధాంతం ఎందుకు

మొదటిపేజీ తరువాయి..

కేంద్రంలో విలేకరుల సమావేశంలో సీతక్క మాట్లాడుతూ ఆడ బిడ్డలంటే నీకు గిట్టదు. సొంత చెల్లె నీ అహంకారాన్ని చూసి నీపై మట్టి పోస్తోంది. నువ్వు ఓర్తలేవని కన్నీళ్లు పెట్టుకుంటోంది. ఇప్పుడు ఆదివాసి మహిళా అని చూడకుండా నన్ను టార్గెట్ చేస్తున్నావ్. ఎందుకు?. ఇలా చేసి నువ్వు సాధించిందేది ఏమిటి?. కేటీఆర్ నీకు ఎందుకు ఇంత అహంకారం. నీవు నిజంగా వాస్తవాల మీద బతికిన వాడివైతే చెప్పు. మేము ఎంత మందిని ఇబ్బంది పెట్టాం ఎవరిని జైలుకు పంపించాం. 70 ఏళ్ల చరిత్రలో కోయ వర్గానికి మంత్రి పదవి రాలేదు. ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తుంది. నేను తప్పులు చేశానని చెప్పడం కాదు.. అసెంబ్లీలో చర్చ పెట్టి నిలదీయ అంతేగానీ పక్క నియోజకవర్గాలను తీసుకొచ్చి రోడ్లమీద పోర్లాడితే సానుభూతి వస్తుందనుకోవడం నీ మూర్ఖత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఎంతోమంది ఆత్మహత్యలకు కారణమైన మీరు.. ములుగులో సీతక్క రాజ్యం. పోలీస్ రాజ్యం అంటూ ధర్నాలు చేస్తారా. ములుగు లో నడుస్తుంది ప్రజారాజ్యం . ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన. ఎంతమందిపై తప్పుడు కేసులు పెట్టామో మీ దగ్గర లెక్క ఉంటే తీయండి. నిలదీయండి. దుబాయ్ లాంటి ప్రాంతాల్లో స్టూడియోలు ఏర్పాటు చేసి మాపై రోత వార్తలు రాపియడం ప్రజలు గమనిస్తున్నారు. ఆదివాసీ బిడ్డనైన నన్ను టార్గెట్ చేయడానికి మిడుతాల దండును పంపిస్తున్నావా కేటీఆర్. మేం సమ్మక్క సారక్క వారసులం. మా జోలికి వస్తే నాశనమై పోతావు అని మంత్రి సీతక్క అన్నారు.

## సకాలంలో యూరియా ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

97 వేల మెట్రిక్ టన్నుల దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే అందినట్లు సీఎం వివరించారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యూరియా సరఫరాకు రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని, వాటి సంఖ్య పెంచాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉంటే న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ అవుతున్నారు. అందులోభాగంగా మంగళవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ – బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ – విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో–డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## బీసీ బిల్లు ఆమోదించాలి

మొదటిపేజీ తరువాయి..

రైల్ రోకో నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్సీ కవిత%ూ% "ఒక్క రైలు చక్రాన్ని కూడా కదలనివ్వబోము. డెక్కన్ నుంచి ఢిల్లీకి రైళ్లను రానిచ్చేదే లేదు. ఆ స్థాయిలో రైల్ రోకో చేపడుతాము. బిల్లును ఆమోదించకపోతే రెండున్నర కోట్ల తెలంగాణ బీసీ బిడ్డలు బీజేపీకి గుణపాఠం చెబుతారు" అని వ్యాఖ్యానించారు. రైల్ రోకో కేవలం ట్రైలర్ మాత్రమేనని, బిల్లును ఆమోదించకపోతే భవిష్యత్తులో నిరవధికంగా రైల్ రోకోను నిర్వహిస్తామని హెచ్చరించారు. బీజేపీ డీఎన్ఏలోనే బీసీ వ్యతిరేకత ఉందని మండిపడ్డారు. రైల్ రోకోకు మద్దతు, బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలకు లేఖలు రాస్తానని తెలిపారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి రెండేళ్లు కావస్తున్నా వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తాము చేసిన పోరాటాలు, ఉద్యమాలతో దిగొచ్చిన ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లులను ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపించి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. 2014లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత రాహుల్ గాంధీకి అకస్మాత్తు బీసీల పట్ల ప్రేమను ఒలకపోయడం మొదలుపెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఇంకా కులగణన నిర్వహించలేదని ఎండగట్టారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డీ) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వమే జీవో జారీ చేసి పెంచిన రిజర్వేషన్లను అమలు చేయవచ్చని, కాబట్టి రాజ్యాంగాన్ని పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక ఫోన్ కాల్ చేసి జీవో ఇవ్వమని ఎందుకు సూచించడం లేదు ? 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయించేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో జీవో ఇప్పించాలని రాహుల్ గాంధీకి డిమాండ్ చేశారు.

## హౌసింగ్ బోర్డుకు కాసుల పంట

మొదటిపేజీ తరువాయి..

ధరలకు అమ్ముడయ్యాయి. హెచ్ఐజీ విభాగంలో అత్యధికంగా చదరపు గజానికి రూ.28,500 పలకగా, మరో రెండు హెచ్ఐజీ ప్లాట్లు రూ.25,500, రూ.24,000 ధరలకు విక్రయమయ్యాయి. ఎంఐజీ విభాగంలో 220 చదరపు గజాల ఒక ప్లాటు ఏకంగా రూ.23,500 ధరకు అమ్ముడుపోయింది. మొత్తం 4660 చదరపు గజాల విస్తీర్ణంలో జరిగిన ఈ విక్రయాల్లో సగటున చదరపు గజానికి రూ.19,069 ధర పలికింది. తెలంగాణలో నల్గొండతో పాటు పలు ఇతర ప్రాంతాల్లోనూ తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (%ూఎజూ%) ద్వారా నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలనీలు ఉన్నాయి. ఈ కాలనీలు సాధారణంగా నగరాలు, పట్టణాల శివారు ప్రాంతాల్లో, లేదా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఏర్పాటు చేయబడతాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి.. కూకట్‌పల్లి, దిల్?సుఖ్‌నగర్, చందానగర్, మియాపూర్, కేపీహెచ్‌బీ కాలనీ వంటి ప్రాంతాల్లో అనేక హౌసింగ్ బోర్డు కాలనీలు విస్తరించి ఉన్నాయి. ఇవి దశాబ్దాలుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధికి కీలక కేంద్రాలుగా నిలిచాయి. రంగారెడ్డి జిల్లాలో.. శంషాబాద్, కోకాపేట, కొంపల్లి, గండిపేట వంటి ప్రాంతాల్లో కొత్తగా అభివృద్ధి చెందుతున్న హౌసింగ్ ప్రాజెక్టులతో పాటు హౌసింగ్ బోర్డు కాలనీలు కూడా ఉన్నాయి.



# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

## నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు.ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మాన్ అల్తాహ్లైహ్ పాల్గొన్నారు. వీరితో పాటు- ఏఒ ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు- వంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక పక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1-స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ-లు పూర్తయిన తర్వాత అక్టోబర్- నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు- ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

నగరంలోని పాతబస్తీ సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఉదయం బాంబు బెదిరింపు ఫోన్ కాల్ కలకలం సృష్టించింది. ఈ ఘటనతో కోర్టు పరిసరాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా దళాలు, పోలీసులు అప్ర మత్తమవుతూ, కోర్టులోని అన్ని కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ఫోన్ కాల్ వస్తూనే అధికారులు ఎలాంటి ప్రమాదం జరుగకుండా అతి వేగంగా స్పందించారు. చీఫ్ మెజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఖాళీ చేయించి, తనిఖీలకు అనుమతిని ఇచ్చారు. అనంతరం కోర్టు ప్రాంగణంలోని అన్ని కోర్టులను మూసివేసి, అక్కడ ఉన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కేసుల కోసం వచ్చిన ప్రజలను వెంటనే బయటకు పంపించారు. బాంబు బెదిరింపుతో అప్రమత్తమైన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లు సిటీ- సివిల్ కోర్టు ప్రాంగణానికి చేరుకొని తనిఖీలు ప్రారంభించాయి. ప్రతి కోణాన్ని సమీక్షిస్తూ, కోర్టు భవనం అంతటా జాగ్రత్తగా తనిఖీలు చేపట్టారు. కోర్టు సమీపంలోని పాత సీపీ కార్యాలయం ఉండటంతో భద్రతను మరింత కఠినంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ అనూహ్య ఘటనపై అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ, ఫోన్ కాల్ ఉద్భవించిన మూలాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. ఈ బెదిరింపు కాల్ నకిలీగా ఉందా లేదా వాస్తవమైనదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. స్థానికులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగుల్లో భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఇలాంటి భద్రతా బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్‌లో కోర్టుల భద్రతపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

# బిఆర్ఎస్ నిలదీస్తే గానీ కదలరా

- కల్వకుర్తి మోటర్లు ఆన్ చేయడం మా ఒత్తిడే
- మాజీమంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు


**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



ఎట్టకేలకు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి నీళ్లు విడుదల చేయడం బిఆర్ఎస్ , కెసిఆర్ విజయం అని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ నిలదీస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలిక రాదా..తాము ప్రశ్నిస్తే తప్ప రైతుల నీటి సమస్యలు గుర్తు రావా..అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్‌రెడ్డి రైతుల నోరు కొడుతున్నారు.. కడుపు కొడుతున్నరు అంటే గాని ఆలోచన రాదా..లక్షలాదిగా రైతులతో తరలి వచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటే గాని చలనం ఉండదా..? అని నిలదీశారు. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరదను ఒడిసిపట్టాల్సింది పోయి, విడిచిపెట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఇకనైనా రాజకీయకక్ష సాధింపు చర్యలపై దృష్టి పెట్టడం మానేసి రైతాంగంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కల్వకుర్తి వలే, కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి, రిజర్వాయర్లు నింపి పొలాలకు నీళ్లు మళ్లించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ ఎపిఒలకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం శోచనీయం అని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. చేసిన పనికి వేతనాలు రాక ఉపాధి హామీ సిబ్బంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కుటు-ంబ పోషణ భారమై సతమతమవుతుంటే ఈ ప్రభుత్వం పట్టనట్లు- వ్యవహరించడం దుర్మార్గం అని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి మనోవేదనకు గురై ఉపాధి హామీ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం విచారకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పారిశుధ్య కార్మికులకు కూడా వేతనాలు రాక గ్రామాల్లో పారిశుద్ధం పడకేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో హామీలతో ఊదరగొట్టిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏమని సమాధానం చెబుతారు..? ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధి హామీ ఎపిఒలు, పారిశుధ్య కార్మికుల పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ




**మహబూబాబాద్- నేటి ప్రభాత సూర్య :**

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్‌కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు- దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ- కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు- చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు-ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# బడంగ్‌పేట్ భూ కబ్జాలపై అధికారుల మౌనం

- కమిషన్లకు తలవంచిన కమిషనర్
- బీజేపీ నాయకులు ఆరోపణ
- మున్సిపల్ ఆఫీసు ఎదుట నిరసన

**రంగారెడ్డి-నేటి ప్రభాతసూర్య :**



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని పార్కుల స్థలాలు, పబ్లిక్ ప్రాపర్టీలు క్రమంగా భూ మాఫియా చేతుల్లోకి వెళు తున్నాయని, ప్రజల కోసం కేటాయించిన ఈ స్థలాలు కబ్జా అవుతున్నా, అధికార యంత్రాంగం అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని బిజెపి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై. భారతీయ జనతా పార్టీ తరఫున కలెక్టర్ కార్యాలయం, సీడీఎంఏ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలలో అనేకసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యమని విమర్శించింది. ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ కమీషన్ల కోసం అక్రమాలను ప్రోత్సహిస్తూ, కబ్జాదారుల పక్షాన నిలబడటం శోచనీయమని విమర్శించింది. తాము ఇన్ని ఫిర్యాదులు చేసినా కనీసం విచారణ కోసం ముందడుగు వేయడం లేదని విమర్శించింది. అధికారుల ఈ తీరు వల్ల విసిగి తాము ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని బిజెపి పేర్కొంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం నాడు నిరసన కార్యక్రమం జరిగింది. అధికారుల నిర్వాకాన్ని తీవ్రంగా ఖండించిన బీజేపీ నాయకులు, భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలను సహించబోమని, ప్రజల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కమిషన్లు తీసుకుని భూ కబ్జాదారులకు అండగా నిలుస్తున్న అధికారుల్ని కూడా విచారించాల్సిన అవసరం ఉందని బీజేపీ బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాసంపత్తి పరిరక్షణకు తాము చేసే ఈ పోరాటం సమర శంఖారావం కాబోతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగుడం రామకృష్ణారెడ్డి రాముడి వీర కర్ణ రెడ్డి మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి గౌరవ మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగా శంకర్ ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తర మల్లేష్ యాదవ్, నవార శ్రీనివాస్ రెడ్డి ,జక్కిడి మధుసూదన్ రెడ్డి, మంగపతి నాయక్ ,కొంతం ప్రకాష్ రెడ్డి ,తీగల సురేందర్ రెడ్డి ,లాల సందీప్ ,కుంటి భాస్కర్ ,బంగారు రాజ్ కుమార్ ,హేమంత్ రెడ్డి, అగ్రిసెట్టి సైదులు, బిట్టు శశి రెడ్డి ,కొంత మురళీధర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, లక్ష్మీనారాయణ ,నగేష్ ,రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా బోనాల జాతర

## బోనాల ఉత్సవాలపై మంత్రి పొన్నం

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శాని-టైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు-కు మంత్రి ఆదేశించారు.

# ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతా

## ఎక్స్ వేదికగా ఎద్దేవా చేసిన అసద్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాకిస్తాన్, ఇజ్రాయిల్ ప్రతిపాదించడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇద్దరూ డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ప్రతిపాదించారని, అయితే మునీర్ భారతదేశంలో ఉగ్రవాదులను పంపించే కీలక వ్యక్తి అయితే, నెతన్యాహు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుండి పారిపోయిన వ్యక్తి, అని అతను పాలస్తీనియన్లపై బహిరంగంగా మారణహోమానికి పాల్పడ్డాడని అసదుద్దీన్ ఆరోపించారు. వీరిద్దరి చర్యలకు యుఎస్ఎ ఆమోదం ఉందని అసదుద్దీన్ ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

# అధికారం లేకపోయేసరికి కెటిఆర్ నిలవడం లేదు

- డైరెక్ట్ ఎమ్మెల్యే అయినోడికి రాజకీయాలు ఏం తెలుసు
- పదేళ్లు పాలన వెలగబెట్టిన వారి చరిత్ర ప్రజలకు తెలుసు
- రేవంత్‌ను గోకుడు ఎందుకు.. తిట్లు తినడమెందుకు
- మీడియా సమావేశంలో జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ విదేశాల్లో చల్లదనం కోసం పోతున్నారని అన్నారు. నెలలో 20 రోజులు విదేశాల్లో కేటీఆర్‌కి ఏం పని అని ప్రశ్నించారు. కేసీఆర్ కోటాలో కేటీఆర్ డైరెక్ట్ ఎమ్మెల్యే అయిపోయాడని, రాజకీయ ఒడిదుడుకులు ఆయనకేం తెలుసని మండిపడ్డారు. తాము ఎన్నో వ్యవప్రయాసలతో రాజకీయ నేతలం అయ్యాం అని చెప్పారు. తమకున్న అనుభవాల ముందు కేటీఆర్ జీరో అని జగ్గారెడ్డి విమర్శించారు. 18 నెలలుగా అధికారం లేకపోయేసరికి కెటిఆర్‌కు మనసుకు పడతలేదన్నారు. గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కేటీఆర్ ఈ మధ్య తెలంగాణలో ఉండటం లేదు. నెలకోసారి విదేశాలకు వెళుతున్నాడు. నెలలో పది రోజులు ఇక్కడ, 20 రోజులు విదేశాల్లో ఉంటాడు. కాబట్టి సీఎం రేవంత్ రెడీ షెడ్యూల్ ఆయనకు తెలియదు. విదేశాల్లో తిరిగే కేటీఆర్‌కి సీఎం రేవంత్ ఏం చేస్తున్నది ఎందుకు తెలుస్తుంది. పదేళ్లు మంత్రిగా నువ్వు, సీఎంగా మీ నాయన చేశాడు. ఢిల్లీకి ఎందుకు పోతారో ఆ మాత్రం తెలియదా కేటీఆర్ అని ప్రశ్నించారు. ఎరువులు, నిధులు, నీళ్ల పంచాయతీ కోసం సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లారు. కేసీఆర్ కుటుంబం ఢిల్లీకి లిక్కర్ దందా కోసం పోయింది. హరీష్ రావు, కేటీఆర్‌లు ఈడీ ఆఫీస్ల కోసం డిల్లీ వెళ్ళారు. మా సీఎం కేంద్రం చుట్టు తిరుగుతున్నారు. కేటీఆర్‌కి సిస్టర్ స్ట్రోక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి పుట్టినిల్లు డిల్లీ. మీ లాగా మాది గల్లి పార్టీ కాదు కదా. కేటీఆర్.. నీ స్ట్రోక్‌ల లొల్లి మాకెందుకు రుద్దుతున్నావు' అని అడిగారు. సన్నాసులు అనే మాటలు స్టార్ట్ చేసింది మీ అయ్యనే. మీరు తిట్టిన మాటలను కాస్త పాలిష్ చేసి తిడుతున్నారు. మేము సత్రం నడపడం లేదు, మీరు తిడితే మేము తిడతం. సీఎం రేవంత్ రెడ్డిని గోకుడు ఎందుకు, తన్నించుకోవడం ఎందుకు?. తిట్ల పురాణం మీదే.. మీరు ఒకటి అంటే మేం పది తిడుతున్నాం. కేటీఆర్ అమెరికాలో చదివి.. పదేళ్లు మంత్రిగా చేసాడు. చర్చ అసెంబ్లీలో చేయాలా?, కల్లు కాంపౌండ్‌లోనా?. కల్లు కాంపౌండ్‌కు రా అంటే ఎట్లా?. వెయ్యి కోట్లు పక్క రాష్ట్రాల ఎన్నికల్లో పంపింది కేసీఆర్ కుటుంబం. కేటీ-ఆర్ అబద్దాల కోరు. అందరికీ వడదెబ్బ తగిలితే.. ఆయనకు ఫ్యామిలీ దెబ్బలు తగులుతున్నాయి. కేటీఆర్‌కి అవగాహనలేక ఇబ్బందిపడుతున్నారని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# దమ్ముంటే ఫాతిమా కాలేజీపై చర్యకు దిగు

- లీగల్ టీమ్‌తో హైకోర్టులో కొట్లాడాలి
- బిజెపి అధ్యక్షుడు రామచంద్రకు రాజాసింగ్ సవాల్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

తాను దమ్మీని కాదని బిజెపి కొత్త అధ్యక్షుడు రామచంద్రరావు నిరూపించుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. దమ్మీ కాదని నిరూపించుకునేందుకు రామ్ చందర్ రావుకు ఇది మంచి అవకాశమన్నారు. చెరువును ఆక్రమించి అక్బరుద్దీన్ కట్టిన ఫాతిమా కాలేజ్ పై లీగల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని.. లీగల్ టీమ్ తో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసీ ఫాతిమా కాలేజ్ కూల్చేందుకు కొట్లాడాలని తెలిపారు. హైడ్రా వల్ల అనేక పేద కుటుంబాలు రోడ్ల పాలయ్యాయని.. పేదలకు ఒక న్యాయం, ఫాతిమా కాలేజ్ కు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫాతిమా కాలేజ్ కూల్చడానికి ధైర్యం చాలడం లేదా అని నిలదీశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధ్యక్షపదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు- వెల్లడించారు. తన రాజీనామా లేఖను పూర్వ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు- తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే రాజాసింగ్ గతంలో సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని ఆయన అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు.

# సంపాదకీయం

## ఎన్‌డిఎ పక్షాల డమ్మీ పాత్ర!

పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌలిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయ స్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి.

కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా ఆమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీ పడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది.

దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామ మాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి.మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోతున్నాయి. అందుకు గల కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు.

వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాలనుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో, నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మరీ మంచిది. ఈ అంశాలను చర్చించే ధైర్యం ఎన్‌డిఎ పక్షాలు చేయకపోవడం దారుణం కాక మరోటి కాదు.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల


ముంబయి- నేటి ప్రభాత సూర్య : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. అమెరికా బెదరింపులతో ఇప్పుడు అన్ని రంగాల్లో దెబ్బతినేలా ఉంది. ట్రంప్ సుంకాల వల్ల రానున్న రోజుల్లో డాలర్ మారకం మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ.85.67కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ దిగుమతులు కూడా డాలర్‌ను బలోపేతం చేస్తున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నంటడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.85.67 వద్ద డాలర్ మారకం కొనసాగుతున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకోవడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగిపోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికి తోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారం పై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొంటుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.

**రూపాయిని నిలబెట్టే మార్గమేదీ?**



# నైపుణ్యాలు ఉంటున్నా.. ఆవిష్కరణలు ఏవీ?

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**




దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. నేటి విద్యా విధానంలో మన నైపుణ్యాలు కానరావడం లేదు. సాంకేతికంగా బలంగా ఉంటున్నా ఎందుకనో అద్భుతాలు సాధించడం లేదు. ఐఐటిలు, ఐఐఎంల నుంచి వస్తున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటున్నా, ఆవిష్కరణలు రావడం లేదు. ప్రతిదానికి మనం విదేశీ నైపుణ్యాలపై ఆధారపడుతున్నాం. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు.

మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. దీనికితోడు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తోంది. ఒత్తి పరీక్షల్లో పడి విద్యార్థులు అసువులు బాస్తున్నారు.ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా భారతీయ విద్యను అంతర్జాతీ స్థాయిలో పోటీ పడేలా చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది.

ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగు ల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యా విధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావర ణం కల్పించాల్సి ఉంది. ఎన్ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి. ప్రపంచ విద్యా భ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదిగేలా చేయాలి. ఎంతసేపూ మనం విదేశాలకు వెళ్లకుండా మనవద్దకే వచ్చేలా చేయగలగాలి. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది.ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యా వ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవస రమైన మానవ వనరులను అందించా లన్న లక్ష్యం కావాలి.

డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరగలదు. అందుకు మానవవనరులను అభివృద్ధి చేసే విద్యావిధానం రావాల్సి ఉంది. చదువు ఏదయినా స్వశక్తితో నిలబడ గలిగేలా పౌరులను తీర్చిదిద్దగలగాలి.

## అమరావతిలో అనుమతుల్లో జాప్యం లేదు

- వెంటనే నిర్మాణాలు చేపట్టాలి
- స్థల కేటాయింపు దారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి- నేటి ప్రభాత సూర్య :**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల నిర్మాణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. రాజధానిలో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు, కార్యాలయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం కేటాయించిన స్థలాల్లో ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందనే దానిపై చర్చించారు. ఈ సమీక్షకు ఆయా సంస్థల అధినేతలు, ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. కాగా, ఎవరు ఏ సమయంలో తమ నిర్మాణాలు మొదలు పెడతారు, ఎప్పటికి పూర్తి చేస్తారనే అంశంలో నేరుగా ఆయా సంస్థల యజమానులతో సీఎం మాట్లాడారు. ఇప్పటి వరకు రాజధానిలో 72 సంస్థలకు 947 ఎకరాలను సీఆర్‌డీఏ కేటాయించింది. స్థలాలు పొందిన వారిలో స్కూళ్లు, బ్యాంకులు, యూనివర్సిటీలు, హోటళ్లు, హెల్త్ కేర్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, మత సంస్థలు, ఐటీ, టెక్ పార్కులు ఉన్నాయి. అనుమతుల విషయంలో ఎక్కడా జాప్యం ఉండదని, జాప్యం ఉంటే నేరుగా తనను సంప్రదించాలని సీఎం స్పష్టం చేశారు.

# పాత్ర ఏదైనా పరకాయ ప్రవేశమే

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

తెలుగు చలన చిత్రసీమలో ఏ పాత్రనయినా అవలీలగా పోషించి, మెప్పించ గలిగిన నటుల్లో దివంగత గుమ్మడి వెంకటేశ్వరరావుముందుండేవారు. ఆయన పోషించని పాత్ర లేదు. దశరథుడు, బలరాముడు, మహామంత్రి తిమ్మరుసు లాంటి బలమైన పాత్రలను అవలీలగా పోషించిన మహానుభావుడు గుమ్మడి. నేడు ఆయన జయంతి సందర్భంగా ఈ తరం ఆయన నటించిన పాత్రల గురించి తెలుసుకుంటే మంచిది. విలనిజంతో పాటు, తండ్రి పాతల్రకు ఆనే సాటి. రెంటిలోనూ పరకాయ ప్రవేశం చేసి ఏడిపించే సమర్థుడు ఆయన. ఆ ఠీవి, దర్పం చూసినా, ఆ గొంతు లోంచి జాలువారే సుస్పష్టమైన తెలుగు పదాలు విన్నా ఇంకాసేపు ఆయన అలాగే తెరమీద కనబడితే బావుండునని అనిపిస్తుంది. మాయాబజార్‌లో బలరాముడిగా అద్భుత నటన కనబర్చారు. తనకంటే వయసులో పెద్దవారైన హీరోలకు అనేక చిత్రాల్లో తండ్రిగాను, మామగాను నటించి, ఒక ముద్ర వేయించేసుకున్నాడు. నిజానికి ఆయన నటించిన ఏ చిత్రంలోనూ తన శరీరాకృతిని కోల్పోలేదన్న విషయాన్ని మనం చూడొచ్చు. చక్కని రూపంతో, కనీసం గుప్పెడు పొట్ట కూడా కనబడని అంత అందమైన తండ్రికి తనకన్నా పెద్దవారైన హీరోలు కొడుకులుగా నటిస్తూ వచ్చారు. ఎన్ఎఆర్, ఎన్టీఆర్ లాంటి వారికి తండ్రిగా, మామగా నటించిన ఘనత గుమ్మడిదే. పేద బ్రాహ్మడి వేషం వేసినా, రాజ గురువుగా వేసినా ఆ పాత్ర గుమ్మడి చేయాల్సిందే. ఆయన నటనతో ఏడిపించేవాడు. సినిమా మాధ్యమానికి ఇంత శక్తి ఉంటుందా? ఇలా ఏడిపించగల ప్రతిభావంతమైన నటనను ఆయనకు ఏ దేవుడు ప్రసాదించాడన్న అనుమానమూ కలుగుతుంది. కైక వరమడిగినప్పుడు దశరథుడి ఆక్రోశం, ఆవేదన చూస్తే గుమ్మడితో పాటుగా మనకూ గుండె పట్టేస్తుంది. ఆ తండ్రిమనసు ఎంత తల్లడిల్లిపోయిందో, ఎంత వేదన అనుభవించాడో స్వయంగా తనకుతానే దశరథుడిగా మారిపోయి, తన స్వంత కుమారుణ్ణే వదులుకుంటున్నంత విషాదాన్ని అణువణువునా శరీరమంతా నింపుకుని అద్వితీయమైన నటనతో మనందరినీ ఏడిపించే స్తాడు గుమ్మడి. అదంతా దర్శకత్వ ప్రతిభ ఒక్కటే కాదు. ఆ పాత్రలన్నీ గుమ్మడి కోసమే ఉద్భవించాయి. అదే గుమ్మడి భృగుమహర్షిలా విపరీతమైన అహంకారాన్ని ప్రదర్శిస్తూ 'వెంకటేశ్వర మహాత్మ్యం' చిత్రంలో మనందరినీ ఆశ్చర్యపరుస్తాడు. ఇక దురదృష్టవశాత్తు గుండెపోటుకీ, గుమ్మడికీ లంకె పెట్టి, అనేక చిత్రాల్లో ఆయన్ని మంచాన పడెయ్యడమో, పాత్రకు మంగళం పాడయ్యడమో చేశారు దర్శకులు. దానికీ ఆయనే న్యాయం చేశారు. ఇకపోతే సమాజంలో దర్జాగా ఉండే, డాబు ప్రదర్శించే కంపెనీ ఓనర్‌గా కూడా బ్లాక్ కలర్ సూటులో, చేతిలో పైపుతో గుమ్మడిని చూస్తే.. ఎంత అందం, ఠీవి గోచరిస్తాయి. ఎన్ని సంవత్సరాలుగా పరిశ్రమలో ఉన్నా ఇప్పటికీ గట్టిగా నాలుగు సంభాషణల్ని కూడా తప్పుల్లేకుండానో, భావం కోల్పోకుండానో పలకగలిగే సామర్థ్యం మాత్రం శూన్యం. కేవలం ఆకారమొకటే కాకుండా నవరసాలనూ అవలీలగా పోషించగల సహజనటుడు మాత్రం గుమ్మడి ఒక్కడే! కొందరు దర్శకులు కాస్త పక్కదారి పట్టి గుమ్మడి చేత ప్రతినాయక పాత్రల్లో నటింపజేశారు. అయితే ఆయన ఎంత కాఠిన్యాన్ని ప్రదర్శిస్తున్నా అందులో కూడా ఇమిడిపోయారు. అప్పాజీగా గుమ్మడి, కృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్..ఇంత కన్నులపంటకు ఏ భాషా ప్రేక్షకులూ నోచుకుని ఉండరేమో? అద్వితీయమైన నటన, భాషాసౌందర్యం, ఉచ్ఛారణాపరంగా చెవులకు హాయి గొలిపే ఆ ఇద్దరి సంభాషణలు, మూడుగంటల పాటు విజయనగర సామ్రాజ్యంలో విహరించి వచ్చేస్తాం మనందరం. గుమ్మడి లాంటి నటుణ్ణి చూసిన తరం ఇప్పుడు అలాంటి నటులను చూడలేకపోతోంది.

- అరుదైన నటుడు మన గుమ్మడి
- నేడు ఆయన జయంతి సందర్భంగా నివాళి



## ఆధ్యాత్మికం

### స్థితప్రజ్ఞతతోనే మానసిక ప్రశాంతత !

**తిరుమల- నేటి ప్రభాత సూర్య :**

కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ స్థితప్రజ్ఞత అలవాటు చేసుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుంది. జీవితమంటేనే నిత్య సంఘర్షణ. కష్టాలు, సుఖాలు, దఃఖాలు ఉండనే ఉంటాయి. అవి నిరంతరం మనలను వెన్నంటి ఉంటాయి. ఎవరి జీవితం కూడా పూలపాన్పులా ఉండదు. డబ్బు ఉన్నవారుకూడా మరింత డబ్బు సంపాదించేక్రమంలో సుఖాన్ని పొందడం లేదు. పదవులు ఉన్నవారు ఉన్నత పదవుల కోసమో, పదవులను రక్షించుకోవడం కోసమో ప్రశాతం జీవనం సాగించడం లేదు. జీవితం ఉలా ఉన్నా...స్థిమితంగా ఉండడం అన్నది అలవాటు వల్ల వచ్చే విద్య. దీనికి మనం సిద్దంగా ఉంటే చాలు. మనస్సును అదుపులో పెట్టుకోగలిగితే ఏదైనా సాధించవచ్చు. సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి.

TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య



## నల్లా ఓదెలు ఆరోగ్యంగా తిరిగివచ్చినందుకు మొక్కుబడి తీర్చుకున్న వేటూరి సత్యనారాయణ



**మందమర్రి,నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి. జులై 8:** మాజీ ప్రభుత్వ విప్, మందమర్రి నేత నల్లా ఓదెలు గారు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఆయన పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా స్వస్థలమైన మం దమర్రికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఓదెలు గారు త్వరగా కోలుకోవాలని కోరాగట్టు అంజనేయ స్వామికి మొక్కుబడి పెట్టిన వేటూరి సత్యనారాయణ గారు, తన మొక్కుబడిని నెరవేర్చుకున్నారు. ఓదెలు గారు ఆరోగ్యంగా తిరిగి వచ్చారని తెలుసుకున్న వెంటనే, వేటూరి సత్యనారా యణ గారు కోరగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో "ఓదెన్న " పేరిట ప్రత్యేక అర్చనలు నిర్వహించి మొక్కుబడి తీర్చుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, "మన సారా మొక్కుకున్న మొక్కుబడి తీర్చుకోవడం అనేది భక్తికి నిదర్శనం. ఓదెలు గారు శీఘ్రంగా కోలుకోవడంలో ఆంజ నేయ స్వామి కరుణ ఉందని నేను నమ్ముతాను," అని తెలి పారు. ఈ కార్యక్రమంలో వెల్టూరు సత్యనారాయణ. నారా లింగన్న. ముంజం నరసయ్య. జెర్రీగల రవి బండారు సత్య నారాయణ. . వాసాల శంకరి సంఘీ సంతోష్ ఏర్పుల రవి ఆగునూరి పోశం తుంగపిండి శంకర్. తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరిగే దేశవ్యాప్త సమ్మెకు పిడిఎస్యు విద్యార్థి సంఘం మద్దతు



**మందమర్రి. నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 8** రేపు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో విద్యార్థుల, యువకులు పాల్గొనాలని శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ మాట్లాడుతూ.బిజెపి ప్రభుత్వం కరోనా కాలంలో తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను తక్షణమే రద్దు చేయాలని అన్నారు.నరేంద్ర మోడీ దేశంలో ఉన్న పరిశ్రమలన్నీ పారిశ్రామిక వ్యక్తులకు అప్పగించి అందుట్లో పని చేసే కార్మికులకు గతంలో ఉన్న చట్టాలన్నీ వర్తించకుండా 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను కుదించి కార్మికులకు హక్కులు లేకుండా చేయడం కొరకు నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకురావడం జరిగింది. దీని ఫలితంగా కార్మికులు సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు కోలిపోతున్నారు. 12 గంటల పని విధానం తీసుకొస్తున్నారు.ఈ నాలుగు కోడ్లు కార్మికులకు నష్టకరంగా ఉన్నాయి. కనుకనే సింగరేణితోపాటు దేశవ్యాప్తంగా సంఘటిత, సంఘటిత 50 కోట్ల మంది కార్మికులు జులై 9 వ తేదీ రోజున సమ్మెలో విద్యార్థులు, యువ కులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు. జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్, జిల్లా నాయకులు కార్తీక్, విద్యార్థులు విష్ణు ప్రియ,రాజేష్,తిరుపతి పాల్గొన్నారు.

## కల్తీ కల్లు తాగి13 మందికి అస్వస్థత



**నేటి ప్రభాత సూర్య -క్రైమ్:** కూకట్ పల్లి లో కల్తీ కల్లు తాగి పలువురు అస్వస్తతకు గురి కావడం కలకలం రేపింది కల్తీ కల్లు తాగిన 13 మంది వాంతులు,విరేచనాలు, లోబీపీతో బాధిలంతా కూకట్ పల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. వీరిలో తొమ్మిది మంది పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.వెంటనే ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, ఆరోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రికి చేరుకొని విచారణ చేపట్టారు. బాధితులంతా హైదర్ నగర్, ఎల్లమ్మబండ, తదిత ప్రాంతాల్లో కల్తీ కల్లు సేవించటం వల్ల అనారోగ్యానికి గురైనట్లు గుర్తించారు.

## కోహెడలో చైన్ స్నాచింగ్ కలకలం..



**హయత్ నగర్ – నేటి ప్రబాత సూర్య :** తుర్క యాంజాల్ మున్సిపాలిటీలోని కోహెడ గ్రామంలో మంగళవారం సాయంత్రం చైన్ స్నాచింగ్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పసుల నర్సమ్మ (65) అనే వృద్ధురాలు స్వగృహ కాలనీలోని తన మూడవ కుమారుడు శ్రీశైలం ఇంటి నుండి సమీపంలోని రెండవ కుమారుడు యాదగిరి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుం డగా బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను ఇబ్రహీంపట్నంకు దారి ఏటని అడిగారు. వృద్ధురాలు రూట్ చెబుతుండగానే ఆమె మెడలో ఉన్న దాదాపు తులంన్నర బరు వున్న బంగారు గగొలుసును లాక్కొని నిందితులు అక్కడి నుంచి వేగంగా పరారయ్యారు.ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో వృద్ధురాలు బిగ్గరగా కేకలు వేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ, హయత్‌నగర్ సీఐ నాగరాజ్ గౌడ్, ఎస్సై వెంకట్ రెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు వెల్లడించారు.

## విద్యార్థి సంఘాల పై ఉన్నంత అధికారులకు ఫిర్యాదు



**మంచిర్యాల జిల్లానేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 8.** ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను అకారణంగా పలు విద్యార్థి సంఘాల నాయకులు వేదిస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారంజిల్లాకలెక్టర్,రామగుండం పోలీస్ కమిషన ర్‌కు మంచిర్యాల జిల్లా ట్రస్మా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు దామెర్ల సిద్దయ్య, ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, పలువురు కరస్పాండెంట్లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న, చిన్న కారణాలు చూపుతూ విద్యార్థి సంఘాల నాయకులు వేధిస్తున్నారని ఆరోపించారు. నేరుగా విద్యాసంస్థల్లోకి వచ్చి తనిఖీలు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారంటూ వేధిస్తు న్నారని వివరించారు. ప్రభుత్వ నిబంధనలు అమలుచేస్తూ సంస్థలను నడిపిస్తున్న నేపథ్యంలో పలు సంఘాల ఒత్తిడి తట్టుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ఎలాంటి సహాయం కోరకుండా మామూలు రుసుము వసూలు చేస్తున్న మమ్మల్ని వేధించడం సరి కాదన్నారు. జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీ విషయం కోర్టులో ఉండగా తామెలాంటి నిర్ణయం తీసుకోలేమన్నారు. మా నిబంధనల గురించి విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నించడంతో తప్పులేదు. కానీ సంఘాల నాయకులు ఏ మేరకు నిబంధనలను అమలు చేస్తున్నారో తెలుపాలని ట్రస్మా నాయకులు ఈ సందర్బంగా డిమాండ్ చేశారు.

## 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

### ఐ ఎన్ టి యు సి మందమర్రి పట్టణ అధ్యక్షులు వడ్లకొండ రంజిత్ గౌడ్




**మందమర్రి. నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 8.** గత పదేళ్లుగా వార్షిక కార్మిక సమావేశాలు పెట్టకుండా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు. అవలంబి స్తున్నాయని,ఎంతో మంది ఎన్నో పోరాటాలు చేసి సాధిం చుకున్నా కార్మిక చట్టాలను కాలరాసేవిధంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక చట్టలకు నిరసనగా ఈనెల తొమ్మిదో తారీ ఖున జాతీయ కార్మిక సంఘాలు మరియు ప్రాంతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టిన సమ్మెను సంగటిత అసంగటిత కార్మికులు అందరు పాల్గొని విజ యవంతం చేయాలని ఐ ఎన్ టి యు సి మందమర్రి పట్టణ అధ్యక్షులు వడ్లకొండ రంజిత్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి. మరియు ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్. మం చిరియాల్ జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్. సూచన మేరకు వారి ఆదేశానుసారం సమ్మెను విజయవంతం చేయ డానికి ఐఎన్టియుసి. ముందుండి పోరాడుతున్నదని కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో ఆకాశంలో నడిచే విమా నాలను సముద్రాల పై నడిచే నౌకలను భూమిపై నడిచే రైళ్లను భూగర్భ గనులను ఎల్ ఐ సిని మరియు చివరికి అంతరిక్షాన్ని సైతం ప్రైవేటికరణ చేసి ఆదానీ అంబానీలకు ఈ దేశ సంపదను శ్రామికశక్తిని దోచిపెట్టడానికి కుట్ర చేస్తున్నదని అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చి కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం కనీస వేతన చట్టాన్ని నీరుగార్చడం పనిగంటలను పెంచడం పిఎఫ్ ను కుజించడం పని ప్రదేశాల్లో రక్షణ లేకుండా చేయడం తదితర అంశాలను జోడించి తయారుచేసిన ఈ చట్టాల వలన కార్మిక సంఘాలు నిర్వీర్యమవ్వడమే కాకుండా సమ్మె చేసే హక్కును కూడా కార్మికులు కోల్పోతారని దానివలన కార్మికుల జీవితాలు. దుర్భల్యమవుతాయని, అందుకే ఈ నెల 9న జరిగే సమ్మెను ఐక్యమత్యంతో అందరం పాల్గొని కార్మిక శక్తిని చూపాలని పట్టణ అధ్యక్షులు రంజిత్ గౌడ్ కోరారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు



**మందమర్రి. నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి జులై 8.** స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మరియు మైనింగ్ శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి. నాయకత్వంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ బి వన్. కార్యాలయంలో సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్ కేక్ కట్ చేసి ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా ఎల్లంపల్లి జైపూర్ పవర్ ప్లాంట్. 108 రాజీవ్ ఆరోగ్యశ్రీ. ఫీజు రియంబర్స్మెంట్. ఇందిరమ్మ ఇల్లు. 200 రూపా యలు పెన్షన్ రేషన్ కార్డులు పేదలకు 9 రకాల నిత్యవ సర సరుకులు ఉపాధి కల్పన ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత వైయస్ఆర్.ది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ.సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు, సొతుకు ఉదయ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కదలి శ్రీనివాస్ గుడ్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి యాదవ్, సీనియర్ నాయకులు ఆలం శంకర్, గోగుల రాజయ్య, ఎర్ర రాజు, ముడారపు శేఖర్, విజయ్, షరీఫ్, రాచర్ల రవి, బీరం శ్రీనివాస్, పోలు సంపత్, రాకం సంతోష్, రంజిత్, నాంపల్లి వేణుగోపాల చారి, రాం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి వినతి పత్రం అందజేత



**గన్నేరువరం– నేటి ప్రభాత సూర్య:** రాజీవ్ రహదారి గుండ్లపల్లి స్టేజ్ నుండి గునుకుల కొండాపూర్ మీదుగా జంగా పెల్లి ,హనుమాజు పల్లి, మైలారం గ్రామాల మీదుగా గన్నేరువరం మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు బిజెపి నాయకులు సొల్లు అజయ్ వర్మ ఆధ్వర్యంలో మండల బిజెపి నాయ కులు వినతిపత్రం మంగళవారం అందజేశారు. అనివార్య కారణాల వల్ల బస్సు సర్వీస్ రద్దు కావడంతో అనేక గ్రామాల ప్రజలు మహి ళలు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇచ్చి బస్సును ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా అర్థాంతరంగా ఆగిపోయిన డబుల్ రోడ్డు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయ కులు గుంటకశంకర్, పుల్లెల రాము, సామ రాజిరెడ్డి తదితల పాల్గొన్నారు.

## లంచం తీసుకున్న డిప్యూటీ స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్

### దాడులు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ



**నేటి ప్రభాత సూర్య (తెలంగాణ క్రైమ్ ):** తెలంగాణలో ఏసీబీ అధికారులు వరస దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ నాంపల్లి లో కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ ను పట్టుకున్నారు. జీఎస్టీరిజిస్ట్రేషన్ కోసం లంచం డిమాండ్ చేశారనే ఆరోపణలతో.. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్ సుధారెడ్డి గగన్ విహార్‌లో ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుం డగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కంపెనీ అభ్యర్థన పై రిజిస్ట్రేషన్ కోసం ఫిర్యాదు అందడం తో.. ఏసీబీ అధికారులు చర్యలు తీసుకున్నారు.

## ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ



**చింతపల్లి– నేటి ప్రభాత సూర్య (జూలై 8)** జనహృదయనేత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని చింతపల్లి మండలం కేంద్రంలోని స్థానిక ఆదర్శ వృద్ధ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు బ్రెడ్ పండ్లు పాలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు గజ్జల మల్లారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం స్వర్గీయ డాక్టర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వారు పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థుల చదువుల కోసం ఫీజు రియంబర్స్మెంట్, నిరుపేదలకు ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ చేసిన ఘనత వారికి దక్కిందన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 108 అంబులెన్స్ ను ప్రవేశపెట్టి ప్రమాదం ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే అక్కడికి వైద్యులు వెళ్లి ప్రాణాలను కాపాడేందుకు వైద్యాన్ని ప్రజల ముందుకు తీసుకు వచ్చారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందజేసిన ఘనత వారికి దక్కుతుందన్నారు..వారి ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ యువజన సంఘ నాయకులు పార్టీ కార్యకర్తలు నాయకులు, వారి సేవలు మరింత ముందుకు తీసుకు వెళ్ళాలి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రాము,శేఖర్, మధు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డు గురించి మాట్లాడే అర్హత రసమయికి లేదు

- మండల కాంగ్రెస్ నాయకులు.
- రోడ్డు అడిగినందుకు కేసులు పెట్టింది నువ్వు కదా?
- స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కోసమే రసమయి రోడ్డు డ్రామా...
- అతి త్వరలోనే డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తవుతుంది



**గన్నేరువరం– నేటి ప్రభాత సూర్య:** రాజీవ్ రహదారి గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అడిగే అర్హత మాజీ ఎమ్మెల్యే రస మయి బాలకిషన్ లేదని మండల కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మం డల అధ్యక్షుడు మూసుకు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డబుల్ రోడ్డు సమస్య గురించి రసమయి మాట్లా డడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నదని, ఆయన అధికా రంలో ఉన్నప్పుడు రోడ్డు కావాలని ఉద్యమిస్తే కాంగ్రెస్ నాయ కులపై, యువకులపై అక్రమ కేసులు పెట్టి వారి భవిష్యత్తును నాశనం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు పాలన చేసి నియోజక వర్గంలో ఏ ఒక్క రోడ్డు సరిగ్గా పూర్తి చేయక కాం ట్రాక్టర్‌కు చేసిన పనులకు పైసలు ఇప్పించక కమిషన్లు దొబ్బి కాలయాపన చేసింది రసమయి కాదా అని ప్రశ్నించారు. ఏ ఒక్క రోజు కాంట్రాక్టర్ కష్టాన్ని సెక్రటేరియట్ కు తీసుకుపోయి వివ రించలేదు ఇప్పుడు కూడా రోడ్డు ఆలస్యం కావడానికి రసమయి హయాంలో బకాయి పడిన కాంట్రాక్టర్ ఆర్థికంగా నష్టపోవడం మూలంగానే ఇప్పుడు పెట్టుబడి పెట్టడానికి కాంట్రాక్టర్ కు ఇబ్బంది అవుతుందని అన్నారు. ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారా యణ డబల్ రోడ్డు నిధుల మంజూరు కోసం పాత కాంట్రాక్టర్ బకాయిలు ఇవ్వాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకుపోవడం జరిగిందని రోడ్డు నిర్మాణం జరగడానికి పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయించి రోడ్డు పనులు జరిగేలా చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఒక ఏడాది కాలంలో డబుల్ రోడ్డు పూర్తి చేసి రసమయి బాలకిషన్ తో పాటు బీఆర్ఎస్ కార్య కర్తలను కూడా ప్రారంభోత్సవానికి పిలుస్తామని అన్నారు. గతం లో రసమయి ఏ ఒక్కనాడు డబుల్ రోడ్డు కోసం చిత్తశుద్ధిగా పని చేయలేదని, అప్పుడు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న బి వినోద్ రావు దృష్టికి రోడ్డు సమస్యలు తీసుకువెళగా ఎన్నికల సమయంలో హడావుడిగా జీవో జారీచేసి రోడ్డు నిర్మాణం చేసినట్టు నటించారు తప్ప ఏమాత్రం చిత్తశుద్ధితో పనిచేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయం వచ్చిందంటేనే రసమయి బాలకిషన్ కు ప్రజల పైన ప్రేమ గుర్తుకు వస్తుందని , ఆయన గతంలో ప్రజలను నాయకులను అవసరాలకు వాడుకొని వదిలి వేస్తాడని ఎద్దేవ చేశారు.నాడు రసమయి పాలన లోడబుల్ రోడ్డు కోసం ఉద్యమంచేయడానికికోర్టులనుండి అనుమతులు పొందా ల్సి వచ్చిందని, నేడు ప్రజా పాలనలో ప్రజలు ప్రతి పక్షాలు స్వే చ్ఛగా నిరసనలు చేసుకోవచ్చని అన్నారు. ఎన్నికల్లో లబ్ధికోసం డబుల్ రోడ్డు కోసం పోరాటమని పోస్టర్లు విడుదల చేయడం విడ్డూరం అని ఎద్దేవ చేశారు. మండల ప్రజలు ప్రతి పక్షాలు అధికార దాహంతో చేస్తున్న బూటకపు ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలు గ్రహించాలని రోడ్డు నిర్మాణం పూర్తి చేయడానికి కావంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ శ్రేణులు కంకణ బద్ధులై ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, జువ్వాడి మన్మో హన్ రావు, చిటుకూరి అనంతరెడ్డి, మాతంగి అనిల్, ఆలువల కోటి, చింతల శ్రీధర్ రెడ్డి, బొడ్డు సునీల్, నేల పట్ల కనకయ్య, వడ్నాల నరసయ్య, తాళ్ల పెల్లి శ్రీనివాస్, తాళ్ల పెల్లి రవి గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర మల్లేష్ గౌడ్ మార్గం మల్లేశం, కటకం తిరుపతి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 8):** ప్రభుత్వ సహకారం తో మహిళా సంఘాలు ఎంతో ప్రగతి సాధించయని మండల అభివృద్ధి అధికారి కిష్టయ్య అన్నారు. కేశంపేట్ మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి కిష్టయ్య హాజరు అయి మాట్లాడుతూ.. ప్రభుత్వ సహకారం తో మహిళా సంఘాలు ఎంతో ప్రగతి సాధించయని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు. పోల్ట్రీ , డైరీ , పాడి పరిశ్రమ, ఎంటర్ ప్రైజెస్ , సోలార్ యూనిట్లు , ఆర్టీసీ బస్సులు, గోదాం లు , పెట్రోలు బంక్ లు మొదలైన స్కీములు ఏర్పాటు చేసి కోటి మంది మహిళా లను కోటీశ్వరులను చెయ్యడమే ప్రభుత్వం లక్షం అన్నారు.ఈసమావేశంలో సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య లక్ష్మి ,కార్యదర్శి సుగుణమ్మ కోశాధికారి గీత , మండల ఎపియం భగవంతు , సీసీ లు రామచంద్రయ్య, మల్లేష్ , యాదయ్య , నర్సింహా , సమాఖ్య అకౌంటెంట్ కవిత , వివిధ గ్రామాల అధ్యక్ష , కార్యదర్శి లు మరియు వివోఏ లు పాల్గొన్నారు.

## మా కష్టాలు తీర్చండి మహాప్రభో అంటూ డివిజనల్ ఇంజనీర్‌కు వినతి పత్రం

**కొత్తపేట గ్రామంలో కరెంటు కష్టాలు తొలగనున్నాయా...!**

**21పేజీల వినతి పత్రంతో వివరణ**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 8):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో గత కొన్ని నెలల నుంచి రైతులు డీడీలు కట్టిన ట్రాన్స్ ఫార్మర్ మంజూరు, మరియు వైర్లు వేలాడుతున్న విషయంలో అలసత్వం వహిస్తున్న స్థానిక విద్యుత్ అధికారుల తీరుపై 21 పేజీల వివరణాత్మక వినతి పత్రాన్ని డిఈ శ్యాం సుందర్ రెడ్డి కి సమర్పించారు. డిఈ విషయంపై డి శ్యాంసుందర్ రెడ్డి స్పందిస్తూ పది రోజులలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారాని,తెలిపారు. లైన్మెన్ లేక పడుతున్న అవస్థల గురించి వివరించగా సాధ్యమైనంత త్వరగా చేస్తామని చెప్పారని కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నాయకులు జగన్ రెడ్డి, కృష్ణ తెలిపారు.

## ఇబ్రహీంపట్నం ఎంపీపీ ఎస్‌లో ఘనంగా హరి కిషన్ సాగర్ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూన్ 8)** ఇబ్రహీంపట్నం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్(గర్ల్స్ ) నందు స్థానిక నివాసి, పారిశ్రామిక వేత్త హరికిషన్ సాగర్ జన్మదిన వేడుకలు ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పాఠశాలలో 120 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిధులు గా ఇబ్రహీం పట్నం మండల విద్యాధికారి హీరానాయక్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కాబినెట్ మెంబెర్ లయన్ కె.వి. రమేష్ రాజు, లయన్ తాళ్ల మహేష్ గౌడ్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సిహెచ్ నర్సింహ్మా, స్కూల్ టీచర్లు ఎం. సురేష్ పాల్గొన్నారు. అదేవిధంగా మర్క సురేష్ దంపతులు, మహేష్ సాగర్, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రంగారెడ్డి
- కౌలు రైతులకు రైతు భరోసా
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణాలు చేపట్టాం
- గత ప్రభుత్వంలో అవినీతి ఎక్కువ, అభివృద్ధి తక్కువ





**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 08):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. తక్కల్లపల్లి 25 లక్షలు, కొత్తపెల్లి 20 లక్షలు, యాచారం 59 లక్షలు, నంది వనపర్తి 71 లక్ష, అయ్య వారి గూడ 10 లక్షలు మొత్తం 1.89 కోట్లు మంజూరు చేశారు. సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులు, కమ్యూనిటీ హాల్స్, వివిధ రకాల పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గత ప్రభుత్వంలో అవినీతి ఎక్కువ జరిగిందని, అభివృద్ధి తక్కువ జరిగిందని వారిని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి 15 సంవత్సరాలలో ప్రజలను పట్టించుకోలేద న్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామములో అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బేషారత్తుగా 6 సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని తెలిపారు. 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. పెద్ద భూస్వాములకు, రియల్ వ్యాపారులకు రైతుబంధు ఇవ్వ లేదని చెప్పారు. నిజమైన పేద రైతులకు రైతుబంధు ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతు ఖాతాలో జమ చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పించన్లు, ఉచిత కరెంటు, అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులకు, పార్టీ కార్య కర్తలకు చెప్పారు ఫార్మా సిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం దూర దృష్టితో రైతులు నష్టపోకుండా ప్లాట్ల పంపిణీ చేశారు. కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వమని తెలియజేశారు. యాచారం మం డలాన్ని 30 వేల కోట్లతో టౌన్షిప్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వాన్ని రైతులను ఆగమాగం చేసిన ఘనత కెసిఆర్ దేనని అన్నారు. మీడియా ముందు కాదు. అసెంబ్లీలో చర్చ జరగాలని కెసిఆర్ కు సవాలు విసిరారు. రాష్ట్రాన్ని అప్పులు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించారు. అసలుకే వడ్డీ కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఎన్ని సమస్యలు ఉన్నా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ మామ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కర్ణాకర్, మాజీ జెడ్పిటిసి మహిపాల్, డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీనివాస్ నాయక్, గడల మాధవి మల్లేష్, వరికుప్పల సుధాకర్, వరికుప్పల తిరుమలేష్, మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, గోరిగే హరికిషన్, ఉప్పల్ భాస్కర్, గౌరారం వెంకట్ రెడ్డి, లిక్కి రంగారెడ్డి, రెడ్డి వెంకట్ రెడ్డి, జయరాజ్, మాజీ ఎంపిటిసి మోటే శ్రీశైలం, బిల్లా కంటి శేఖర్ రెడ్డి, మూడేడ్ల వెంకట్ రెడ్డి, ఎంపీడీవో కే రాధా రాణి, ఎంపీ ఓ, శ్రీలత, ఏపీవో లింగయ్య, సెక్రటరీ తిరుపతయ్య, వేణు , సాయి నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చారి, వీరబొమ్మల శ్రీనివాస్ గుప్తా, మస్కు సిద్ధా తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

- పేదల పక్షపాతి, రైతుల పక్షపాతి
- బడుగు బలహీన వర్గాల ప్రజా నాయకుడు
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ





**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 08):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి యాచారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్క నర్సింహా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. మంగళవారం అనంతరం.. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేశారు, ఆయన రాజకీయాలలో ఆదర్శమని గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీలో కీలకమైన నాయకుడుగా గుర్తింపు పొంది, 7 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా సేవలు అందించారు. ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ, 108, ఆరోగ్య సేవలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రి మెంబర్స్,2 రూపాయలకే కిలో బియ్యం, జలయజ్ఞం, అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించారు. ఆయన తెలుగు రాష్ట్రాలకు ఎనలేని సేవలు అందించారు. ఆయన పరిపాలనలో పేద ప్రజలు, రైతులు ఎంతో అభి వృద్ధి చెందారని గుర్తు చేశారు, అభివృద్ధికి ప్రదాత, మరపు రాని నాయకుడుగా ఇప్పటికీ ప్రజల గుండెల్లో గుర్తింపు పొందారు. ఆయన సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గులాం అక్బర్, లిక్కి పాండురంగారెడ్డి, గౌరారం వెంకట్ రెడ్డి, వరికుప్పల సుధాకర్, వరికుప్పల తిరుమలేష్, మస్కసిద్దు, మస్కు రమేష్, జయరాజ్, చీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాహృదయ నాయకుడిగా చిరస్మరణీయుడు వైఎస్సార్



షాద్‌నగర్‌లో జయంతి వేడుకలు ఘనంగా



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్, (జూలై 8):** తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని షాద్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని చౌరాస్తాలో ఉన్న వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శం కర్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌ను ప్రజలు భగవంతునితో సమానంగా ఆరాధిస్తారు. ఆయన మాటతప్పని, ప్రజల కోసం జీవితాన్ని అర్పించిన ప్రజానాయకుడు, అని పేర్కొ న్నారు.అయన పాలనలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన వైఎస్సార్, ప్రమాణ స్వీకార వేడుక అనంతరం ప్రజల సమక్షంలో ఉచిత కరెంటు పై తొలి సంతకం చేయడం వల్లనే ఆయనకు ప్రత్యేక స్థానం లభించిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా వందలాది పేదల జీవితాలను కాపాడిన ఘనత వైఎస్సార్‌దేనని, రేషన్ కార్డులు, ఇళ్ల పంపిణీలో ఆయన పాలనను మర్చిపోలేమని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, అభిమా నులు పాల్గొన్నారు. ముఖ్యంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కె. చెన్నయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, నాయకులు బాలరాజు గౌడ్, దంగు శ్రీనివాస్ యాదవ్, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, జమృత్ ఖాన్, మసూద్ ఖాన్, కృష్ణారెడ్డి, కరుణాకర్, ముబారక్ ఖాన్, కౌన్సిలర్ కృష్ణవేణి, శ్రీశైలం, కత్తి చంద్రశేఖరప్ప, ప్రదీప్ కుమార్ తదితరులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు. వైఎస్సార్ పట్ల ప్రజల అభిమానాన్ని చాటేలా ఈ జయంతి వేడుకలు, ఆయన్ను ఆదర్శంగా చూసే నేతల మనసుల్లో ఆయన పట్ల గౌరవాన్ని మరోసారి తెలియజేశాయి.

## రైతు పొలంలో వనమహోత్సవం



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 8):** వనాలు పెంచే ఉద్దేశంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వనమహోత్సవం అంటారు. మానవుని మను గడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెం చేలా ప్రోత్సహించాలని కేశంపేట్ మండల ప్రత్యేక అధికారి కిష్ట య్య అన్నారు.మంగలవారం మండలంలోని లింగందాన, గ్రామం లో గోవర్ధన్ రెడ్డి పొలంలో ప్లాంటేషన్ టేకు మొక్కలు, నాటిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిష్టయ్య ఆద్వర్యం లో నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీశైలం పంచాయతీ కార్య దర్శి, భూమి యజమాని గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కాకునూరు గ్రామంలోవనమహోత్సవంలో పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 8):** ఫరూక్‌నగర్ మండలం అన్నారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో, లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ అధ్యక్షుడు రాంచందర్ ఆధ్వర్యంలో, పేద విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు వంశీ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ లయన్ సాయి కృష్ణ, జోనల్ చైర్మన్ కమ్మదనం సందీప్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ..., విద్యే మన సమాజంలోని అసమానతలను తొలగించే శక్తిగా నిలుస్తుంది. విద్య ద్వారానే మన దేశం అభివృద్ధి చెందుతుంది. పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో ముందుకెళ్లాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి, లయన్ మల్చలం మురళి, లయన్ గిరిబాబు, లయన్ బాలబ్రహ్మచారి, బీజేపీ నాయకులు వినోద్ నాయక్, శివశంకర్, బొక్క కృష్ణ, లయన్ రెడ్యా నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆకాంక్ష నెరవేర్చిన మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటాం

- ఉపాధ్యాయులు టి యాదయ్య
- అంటరానితనాన్ని నిర్మూలించాలి
- కుల మతాల మధ్య చిచ్చు పెడితే ఊరుకోం
- ఎం ఎస్ పి నాయకులు జోగు సత్యం
- మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ
- యాచారం, చింతపట్లలో ఘనంగా ఎమ్మార్పీఎస్ దినోత్సవ వేడుకలు





**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 07):.** దేశంలో మాదిగల ఆకాంక్ష నెరవేర్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత రిజర్వేషన్ ప్రదాత మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటామని యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు టి యాదయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలో చింతపట్ల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు సిహెచ్ రాజు అధ్యక్షతనతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ జెండాను ఉపా ధ్యాయులు టి యాదయ్య ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. 1994లో జూలై 7న మాదిగ అనుబంధ కులాలతో ఇరుముడి గ్రా మం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20 మందితో కమిటీ ఎన్నుకున్నారు. అప్పటినుండి అణగారిన కులాల, ఆత్మగౌరవం, సమన్యాయం, ఎస్సీ రిజర్వేషన్ అంశాలపై ఉద్యమాన్ని బలోపేతం చేశారు. మంద కృష్ణ మాదిగ సుమారు 30 సంవత్సరాల నుండి ఎన్నో అవమానాలు, అంటరాని అశ్వశతకు, నాటి దెబ్బలు, జైల్లో అనుభవాలు అనుభవించాడు. అయినా ఈనాటి వరకు వెనకడుగు వేయలేదు. ఎస్సీ రిజర్వేషన్ సాధించే వరకు అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పనిచేశాడు. కానీ కొన్ని పార్టీలు మాట నిలబెట్టుకో లేకపోయాయి. చివరికి తెలుగు రాష్ట్రాలలో మాదిగలు కవులు కళాకారులు, మేధావులు, ఎమ్మెల్యేలు ఎంపీలు, మందకృష్ణ మాదిగ చేస్తున్నటువంటి పోరాటానికి మద్దతు పలికారు. మాదిగలకు రిజర్వేషన్ కావాలని ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వగా చివరి దశలో పార్లమెంటులో రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వగా, సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు తీర్పునిచ్చింది. మందకృష్ణ పోరాటాల ఫలితంగానే ఈరోజు మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ సాధించిందని చెప్పు కోవాలి. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు తెలిపారు. ప్రతి ఒక్కరూ రిజర్వేషన్ అనుభవించాలని నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొండ్రు శంకర్, కొండ్రు అరుణ్ కుమార్, జోగు మహేష్, ఎం రమేష్, మస్కు శేఖర్, మచ్చ జంగయ్య, మస్కు శ్రీకాంత్, మచ్చ అరుణ్ కుమార్, బిజెపి నాయకులు కాకులారం గణేష్, మహిళలు మస్కు లక్ష్మమ్మ, మచ్చ యాదమ్మ, బుచ్చమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

యాచారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మా ర్పీఎస్ మండల అధ్యక్షుడు మూలిమహేష్ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మందకృష్ణ మా దిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ సంఘానికి సహకరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్క నరసింహ, యాచారం మాజీ సర్పంచ్ మారోజు కలమ్మ, సీనియర్ నాయకులు జోబు కృష్ణకు శాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోగు అంజయ్య, చింతుల్ల సాయిలు, మస్కు అశోక్. అనిల్, మస్క నవీన్, కొత్త పవన్, మస్కు పాండయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి సాయినాథుని మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు

**ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇన్చార్జి**



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని సద్గురు సాయి నాథ ఏకశిలా విగ్రహ మందిరం నందు గురు పౌర్ణమి పురస్కరించుకొని రేపటి నుండి గురు పౌర్ణమి ఉత్సవాలు నిర్వహి స్తున్నామని తెలిపారు.నేడు ఉదయం 6 గంటలకు స్వామివారికి పం చామృత అభిషేకాలు, కనకాభిషే కముతో పాటుగా అర్చనలు నిర్వహిం చబడును. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న దాన కార్యక్ర మాలు, తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 వరకు అర్చన కార్యక్రమాలు నిర్వహించబడును. 10వ తేదీ గురు వారం పౌర్ణమి రోజున ఉదయం 6 గంటల నుండి స్వామివారికి అభిషేకాధి కార్యక్రమాలు నిర్వహిస్తూ సత్యనారాయణ స్వామి వ్రతము, దత్తాత్రేయ హెూమము నిర్వహించబడును. అనంతరం అర్చనలు నిర్వహించి సాయంత్రం 6 గంటలకు హారతి భజనలు 10 గం టలకు శేష హారతి కార్యక్రమం, 11వ తేదీ ఉదయం గురుపౌర్ణ ఉత్సవాల ముగింపు సందర్భంగా స్వామివారికి కలశాభిషేకాలు ,అర్చనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చబడును. భక్తజనులందరూ ఈకార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా సాయినాథుని ఆలయ చైర్మన్ ముడుపు శ్రీ రమ్య, వేణుగోపాలరావు, సాయి సేవకులు సద్గురు సాయినాథ ఏకశిలా మందిరము ఖానాపూర్ కోరారు.

TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక


# నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలి




ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇన్చార్జ్ (జూన్ 8)

నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆర్టీసీ కార్మికులు ఈ సమ్మెలో భారీ ఎత్తున పాల్గొనాలని ఇబ్రహీంపట్నం బస్ డిపో ముందు కరపత్రల పంపిణి చేశారు. బిజెపి ప్రభుత్వము మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా చట్టాలను తీసుకొస్తా ఉన్నది, 43 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించింది, కార్మికుల 8 గంటల పని దినాన్ని 10 గంటలుగా పెంచుతుంది. ఆర్టీసీని కూడా ప్రభుత్వము ప్రైవేటుకు అప్ప చెప్పడానికి ప్రయత్నం చేస్తుంది. ఆర్టీసీ భూములను రాష్ట్ర ప్రభుత్వము అమ్మడానికి ప్రయత్నం చేస్తుంది. జులై 9న రేపు జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యెలామోని స్వప్న, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేష, ఆర్టీసీ డిపో ఎస్ డబ్ల్యూ ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు చెరుకూరి నరసింహ్మా,అధ్యక్షులు డిపో కార్యదర్శి పల్నాటి జంగయ్య, డిపో కోశాధికారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ క్యాంపస్‌లో 10న జాబ్ మేళా



హైదరాబాద్,జూల్కై7(నేటి ప్రభాత సూర్య):

ఉస్మానియా యూనివర్సిటీ-లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మెడ్ ప్లస్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 10న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనుంది. ఉస్మానియా యూనివర్సిటీ- ఆర్ట్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంఎ÷%-%లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మెడ్ ప్లస్ ఫార్మసీలోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్‌లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డీ ఫారసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన యువతీ యువకులకు 18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు- యూనివర్సిటీ- ఎంఎ÷%-%లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ- చీఫ్ ఒక ప్రకటనలో వెల్లడిరచింది. రూ.12వేల నుండి రూ.25 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాల కోసం మరిన్ని వివరాలకు సాయి శ్కెలేష్, హెచ్ ఆర్ (ఫోన్ నెంబరు 9666662481) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్‌తో ఉస్మానియా యూనివర్సిటీ- ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా జూల్కై 10న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

### రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు

### ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి

### కారులో మంటలుచెలరేగడంతో నలగురి దేహాలు బుగ్గి

హైదరాబాద్: అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహనమయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో దంపతులు, వారి ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు. మృతులు హైదరాబాద్‌లోని తిరుమలగిరికి చెందినవారుగా గుర్తించారు. స్థానిక జూపిటర్ కాలనీకి చెందిన బెజిగం శ్రీవెంకట్(40), కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూకు చెందిన చొల్లేటి తేజస్విని(36)కి 2013లో వివాహమైంది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీరికి సిద్ధా(9), మృదా(7) అనే ఇద్దరు పిల్లలున్నారు. మూడున్నరేళ్ల కిందట శ్రీవెంకట్ ఉద్యోగరీత్యా అమెరికాలోని డాలస్ వెళ్లారు. ఇటీవల సెలవులు రావడంతో శ్రీవెంకట్ కుటుంబం అట్లాంటా వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున శ్రీవెంకట్, తేజస్వినిలు తమ పిల్లలతో కలిసి కారులో డాలస్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గ్రీన్‌కౌంటీ- వద్దకు రాగానే ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన మినీ ట్రక్కు వెంకట్ కారును ఢీకొంది. కారులో మంటలు చెలరేగడంతో మృతదేహాలు బూడిదైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాద స్థలంలో శ్రీవెంకట్ కుమారుడు సిద్ధార్థ పాఠశాల ఐడీ కార్డు లభ్యమైంది. దీని ఆధారంగా పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా శ్రీవెంకట్ చిరునామా దొరికింది. ఆయన నివాసానికి వెళ్లగా తాళం వేసి ఉంది. నలుగురూ అట్లాంటాలోని దీపిక ఇంటికి వెళ్లినట్లు- తెలుసుకుని ఆమెకు సమాచారం ఇచ్చారు. ప్రమాద స్థలంలో సిద్ధార్థ మృతదేహంలో కొంత భాగం లభ్యమైంది. పోలీసులు డీఎన్‌ఏ నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.

# శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

### బోనాల ఉత్సవాలపై సవిరీక్షలో మంత్రి పొన్నం

హైదరాబాద్, (నేటి ప్రభాత సూర్య):

ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సవిరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్‌ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.



# నెర్రెపల్లి, దండు మైలారంలో పర్యటించిన ఎన్ ఐ ఆర్ డి శిక్షణ అధికారులు



ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ జూన్ 8




జాతీయ గ్రామీణ అభివృద్ధి శిక్షణ సంస్థ ఎన్ ఐ ఆర్ డి లో శిక్షణ నిమిత్తం వచ్చిన వివిధ రాష్ట్రాల అధికారులు మొత్తం 120 మంది ఈరోజు ఇబ్రహీంపట్నం మండలం నెర్రెపల్లి, దండుమైలారం గ్రామాల్లో పర్యటించి ఉపాధి హామీ పథకములో జరుగుతున్న వివిధ రకాల పనులను పర్యవేక్షించడం జరిగినది. ఉపాధి హామీ పథకంలో ఇప్పటివరకు జరుగుతున్న పనులను ఇంకా మెరుగైన రీతిలో పనులు ఏ విధంగా చేపట్టాలి కూలీలకు హాజరు, పేమెంట్ చేసే విధానంలో అనేక రకములైన సరికొత్త విధానాలను అమలులోనికి తీసుకురావడానికి తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఎంపిక చేయటం జరిగినది.

అందులో భాగంగా అధికారులు గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను జియో టాకింగ్ చేసి చేసిన పనులను ఫెన్సింగ్ చేయడం జరుగుతుంది. దీనివలన ఒకసారి పని చేసిన ప్రాంతంలో తిరిగి మరల పనులు చేయకుండా అరికట్టవచ్చు. ఒక రైతుకు సంబంధించిన భూమి మొత్తం కూడా జియో టాకింగ్ చేయటం వలన ఆ రైతుకు చెందిన ఏ ప్రాంతంలో పని జరిగినా ఆ ప్రాంతం నుంచి కూలీల యొక్క ఆదరణ పంపించడానికి అవకాశం ఏర్పడుతుంది. పనికి హాజరైన కూలీల యొక్క ఆధార్ కార్డును ఈ కేవైసీ చేయటం వలన కూలీల హాజరు తీసుకునేటప్పుడు కూలీల యొక్క ఫేస్ రికగ్నిజేషన్ చేసుకున్న తర్వాతనే వారి యొక్క హాజరును సిస్టం అనుమతించడం జరుగుతుంది. దీనివలన పని ప్రదేశంలో ఒకరి బదులు ఇంకొకరు పనికి రావటాన్ని నిరోధించవచ్చు. గ్రూపు సభ్యుల పదిమంది మొత్తంలో ఒక్కరు అసలు వ్యక్తి రాకపోయినా పది మంది హాజరు కూడా అనుమతించదు. గతంలో కూలీలు హాజరు పంపించేటప్పుడు ఒకే చోట నుండి మాత్రమే పంపించేందుకు అవకాశం ఉన్నది. ఈ కొత్త విధానం వలన వారు పని చేస్తున్న ప్రాంతము నుండి హాజరు పంపించడానికి అవకాశం కలుగుతుంది. ఈ విధానాన్ని పరిశీలించడానికి ఎన్ ఐ ఆర్ డి, ఎన్ ఆర్ ఎస్ ఏ, ఎం ఓ ఆర్ డి, సి ఆర్ డి అధికారులు ఇబ్రహీంపట్నం మండలం నర్రేపల్లి, దండు మైలారం రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో అభినేంద్ర కుమార్ ప్రాజెక్ట్ ఆఫీసర్, మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, స్వాగత్ దాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్, మినిస్టర్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అమిత్ కుమార్, యెన్ ఐ సి, ఎన్ ఐ ఆర్ డి నుండి ప్రసాద్, మోహిత్ , వెస్లీ అండ్ టీం, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ నుండి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ నుండి పోగ్రామ్ ఆఫీసర్ మురళి, సందీప్, అబేద్ ఖాన్, రాజశేఖర్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ నుండి అడిషనల్ డిఆర్డిఓ సుభాషిని, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చరణ్ గౌతమ్, శ్వేత సంధ్య, పరశురాం, ఎంపీడీవో జంగయ్య, ఎంపీ ఓ రఘురాం, పంచాయతీ కార్యదర్శులు వీణా, శివకుమార్, ఏపీఓ బి తిరుపతా చారి, ఈసీ రవికుమార్ సాంకేతిక సహా యకులు శ్రీనివాస్, సునంద ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, రామలింగములు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# రాచకొండ రైతులకు న్యాయం చేయాలి





మంచాల-నేటి ప్రభాత సూర్య (జూన్ 8)

రాష్ట్ర ప్రభుత్వం బదలాం కాకుండా చూడాలని ఆర్డీఓ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, మెగావత్ లక్ష్మణ్ నాయక్.మంచాల మండలం రంగారెడ్డి జిల్లా సరిహద్దుజిల్లో యాదాద్రి.భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండరెవెన్యూ 273 సర్వేనెంబర్లో సాగుచేసుకొని జీవనంసాగిస్తున్న మంచాల మండలం పటేల్ చెర్వు తండా నారయణ పురం మండలం ఐదు జొన్నల తండా కాడిల బాయి తండా గిరిజనులకు భూములుసర్వే చేసి రికార్డులు సక్రమంగా సరి చేసి రైతు భరోసాడబ్బులు అందేలాచేసి రైతులకు న్యాయంచేయాలని కోరతూ రైతులతోకలిసి తహసీల్దార్ కార్యాలయనికి విచ్చేసి చౌటుప్పల్ ఆర్డీఓశేఖర్ రెడ్డికి నారాయణపురం మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రంఅందజేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోనిజంగయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు మెగవత్ లక్ష్మణ్ నాయక్. ఈసందర్భంగా జంగయ్య గౌడ్ మాట్లాడుతూ గతబిఅర్ఎస్ పార్టీప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ వల్లనే రికార్డులు తారుమారుఅయ్యి అర్హులైన రైతులకు అన్యాయంజరుగుతుంది అన్నారు. తెలంగాణరాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభత్వ భూమిలో సాగుచేసుకొని జీవనం సాగిస్తున్న ప్రతిఒక్కరైతుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని, పలుమార్లుమీడియాతోమాట్లాడడం జరిగిందిఅన్నారు. రాచకొండరెవెన్యూ ప్రాంతంలోని సర్వే నెంబర్ 273లో తాతల నాటి నుండి సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న అర్హులైన గిరిజన రైతుల భూములు సర్వేచేసి రికార్డులు సరిచేసి భూ భారతి అన్ లైన్ లో పొందుపర్చి రైతులకు న్యాయం చేసి ప్రభుత్వం అందజేసే రైతుభరోసా డబ్బులు అందేలా చూడాలనుకోరారు. రైతుల పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంవహిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బదలాం అవుతుందన్నారు. మంచాల మం డలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, రైతులు మేగవత్ రవి నాయక్, మేఘవత్ జుల నాయక్, మెగవాత్ నరేందర్ నాయక్, మేఘావత్ శ్రీధర్ నాయక్, మోతీరాం నాయక్, వివిధ తండాల గిరిజన రైతులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు



పీర్జాదిగూడ-నేటి ప్రభాత సూర్య:

"ఒక మార్పు అభివృద్ధికి మలుపు అను నినాదం" తో ప్రారంభమైన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలో "దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ టిఎస్విఎన్ త్రిల్లేశ్వర్ రావు అన్నారు." మంగళవారం 37వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ, చెత్తను వేరుచేయు విధానం, వీధికుక్కల నియంత్రణ కార్యక్రమములపై అవగాహన, ఓడలపై చిత్రాలకు గీయడం జరిగిందన్నారు. పీర్జాదిగూడ, పర్వతాపూర్ చెరువులలో గుర్రపు డెక్కను తొలగించుటకు స్ప్రే చేసినట్లు తెలిపారు. వారంలో రెండు సార్లు ఆయిల్బాల్స్ వేయటం, ఫాగింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తెలపాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములై "స్వచ్ పీర్జాదిగూడ"కు కలసి రావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్



కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి.సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్ కుమార్, ఎస్ఐ ప్రవీణ్కుమార్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి. బాలమురళికృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపులా?

### బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శలు

హైదరాబాద్,నేటి ప్రభాత సూర్య:

పాతనగరంలోని సల్కం చెరువు భూమిలో మజ్లిస్ పార్టీ శాసనసభాపక్షం నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ అక్రమంగా నిర్మించిన కళాశాల భవనానికి హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ఒక న్యాయం పేదలకు మరో న్యాయమా? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కళాశాల నిర్మించిన విషయం వాస్తవమేనని, అయితే అందులో పది వేల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నందున వారి జీవితాలను నాశనం చేయలేమని ప్రభుత్వం చెప్పడం విస్మయం కలిగిస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో వేలాది మంది పేదలు, చెరువు శిఖం భూములను పేద, మధ్య తరగతి ప్రజలు సంపాదించిందంతా పోసి ఖరీదు చేస్తే, వారి ఇండ్లను ఎందుకు కూల్చి వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. ఇదేనా వీరీ ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ మార్క్ పాలన అని ఆయన ప్రశ్నించారు. చెరువు భూమిలో భవనాన్ని నిర్మించినందున వేరే భవనానికి కళాశాలను మార్చుకోవాలని సూచన ఎందుకు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదల విషయంలో దూకుడుగా వ్యవహరిస్తున్న హైడ్రా అధికారులు అక్బరుద్దీన్ అక్రమ భవనాన్ని కూల్చేందుకు రంగంలోకి ఎందుకు దిగడం లేదని ఆయన



నిలదీశారు. అందరికీ ఒకే న్యాయం అందిస్తే అక్బరుద్దీన్‌కు చెందిన కళాశాల భవనాన్ని ఎందుకు కూల్చడం లేదని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ప్రభుత్వ భూములు కబ్జా చేసినా, అనుచరులు దాదాగిరి చేసినా, చివరకు విద్యుత్తు బిల్లులు చెల్లించక పోయినా, తీవ్రవాదులకు ఆశ్రయం ఇచ్చినా ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టకపోతే తామే రంగంలోకి దిగి కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు. విరీడియా సంస్థలపై బిఆర్ఎస్ దాడులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిరచారు. వెంటనే దాడులు నిలిపి వేయాలని, ప్రభుత్వం కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలని రామచందర్ రావు డిమాండ్ చేశారు.

# బిజెపి ఇంటి సమస్య పరిష్కరించుకుంటే మంచిది: దానం



హైదరాబాద్,జూల్కై7(నేటి ప్రభాత సూర్య):

బిజెపి పార్టీ అంతర్గత సమస్యలు పరిష్కరించుకుంటే మంచి దని కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలుపు తమదే అని అన్నారు. ఈ సందర్భంగా దానం గాంధీభవన్ లో విరీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్వాగతించాలని సూచించారు. సికింద్రాబాద్ కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఏం చేశాడో చెప్పాలి? అని ప్రశ్నించారు. పేరుకే పసుపు బోర్డు.. కనీసం ఆఫీస్ కూడా లేదు అని విమర్శించారు. తన మంత్రి పదవి అధిష్టానం డిసైడ్ చేస్తుంది అని దానం నాగేందర్ పేర్కొన్నారు.

# కాలుకు సర్జరీ గుండెపోటుతో బాలుడు మృతి?



హైదరాబాద్,నేటి ప్రభాత సూర్య::

కాలుకు సర్జరీ చేస్తే గుండెపోటుతో బాలుడు మృతి చెందాడని వైద్యులు చెప్పిన సంఘటన హైదరాబాద్ లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని టిఎక్స్ ఆస్పత్రిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏడేళ్ల బాలుడి కాలుకు దెబ్బతాకడంతో టిఎక్స్ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యులు కాలుకు చీము పట్టిందని ఆపరేషన్ చేయాలని సూచించారు. వైద్యం వికటించి బాబు మృతి చెందడంతో గుండెపోటుతో చనిపోయాడని వైద్యులు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలుడు మృతి చెందాడని బాలుడి తల్లిదండ్రులు,బంధువులు ఆందోళనకు దిగారు.

# ఆపరేషన్లకు అడ్డాగా మారిన భువనగిరి

### అరెస్ట్ అయిన డాక్టర్ శివకుమార్

నేటి ప్రబాత -సూర్య క్రైమ్ బ్యూరో:

భువనగిరి లోని గాయత్రి ఆసుపత్రిలో ఇద్దరు మహిళలకు అక్రమంగా అబార్షన్ చేస్తున్న ఘటనను పోలీసులు అర్ధరాత్రి సోదాలు రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా డాక్టర్ శివకుమార్ను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. ఈ విషయంపై పక్క సమాచార స్పందించిన భువనగిరి పోలీసులు ఆసుపత్రిలో జరుగుతున్న అబార్షన్లను, రికార్డులను పరిగణలోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు. డాక్టర్ శివకుమార్ అరెస్ట్ అవడం మొదటిసారి కాదు. 2022 లో ఆలేరులో బాలికకు అక్రమ అబార్షన్ నిర్వహించిన సమయంలో కూడా శివకుమార్ అడ్డంగా దొరికిపోయాడు. అప్పట్లో అతను నిర్వహిస్తున్న స్వాతి హాస్పిటల్ ను వైద్యాధికారులు సీజ్ చేశారు. మళ్లీ డాక్టర్ శివకుమార్ తన అసలు పేరు హాస్పిటల్ పేరు మార్చి గాయత్రి ఆసుపత్రిగా మళ్లీ ప్రారంభించాడు. అధికార యంత్రాంగం వెంటనే దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మూడో టెస్ట్‌పై సర్వత్రా ఉత్కంఠ!

- లార్డ్స్‌లో జూలై 10న ప్రారంభం
- లార్డ్స్ పిచ్ పేసర్లకు అనుకూలం
- భారీ స్కోర్లు కష్టమేనంటున్న నిపుణులు

భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాట్స్‌మెన్‌లే హవా కొనసాగించారు. రెండు మ్యాచ్‌ల్లోనూ పరుగుల వరద పారించారు. చాలా మంది ఆటగాళ్లు సెంచరీలు, హాఫ్ సెంచరీలు చేశారు. రెండు మ్యాచ్‌లు అయ్యాక సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఇప్పుడు మూడో టెస్ట్ మ్యాచ్ లార్డ్స్ మైదానంలో ఆడాలి. మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో భారీగా పరుగులు నమోదయ్యాయి. మరి మూడో మ్యాచ్‌కు ముందు లార్డ్స్ పిచ్ ఎలా ఉండబోతుందో వివరంగా ఈ కథనంలో తెలుసుకుందాం. మొదటి టెస్ట్ లీడ్స్ మైదానంలో జరిగింది. ఇందులో భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. దీనికి బదులుగా ఇంగ్లాండ్ 465 పరుగులు చేసింది. భారత్ రెండో ఇన్నింగ్స్ 364 పరుగులకే ముగిసింది. ఇంగ్లాండ్ 373 పరుగులు చేసి 5 వికెట్లతో మ్యాచ్ గెలిచింది. ఈ విధంగా మొదటి మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు నమోదయ్యాయి.రెండో మ్యాచ్‌లో టీమిండియా మొదటి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసింది. దీనికి బదులుగా ఇంగ్లాండ్ 407 పరుగులు చేసింది. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను 427 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. 608 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ ఇంగ్లాండ్ 271 పరుగులకే ఆలౌట్ అయింది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు, రెండో మ్యాచ్‌లోని నాలుగు ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 1,692 పరుగులు నమోదయ్యాయి. ఇలా ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో కలిపి మొత్తం 3,365 పరుగులు వచ్చాయి. ఈ రెండు మ్యాచ్‌ల్లో ఇప్పటివరకు మొత్తం 11 సెంచరీలు నమోదయ్యాయి.మూడో టెస్ట్ కోసం లార్డ్స్ పిచ్‌పై మంచి మోతాదులో గడ్డి కనిపిస్తోంది. లార్డ్స్ మైదానం పిచ్‌పై గడ్డి ఉండడం వల్ల ఫాస్ట్ బౌలర్లకు మంచి స్వింగ్ లభిస్తుంది. పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల అసాధారణమైన బౌన్స్ కూడా కనిపించవచ్చు. దీనివల్ల మ్యాచ్ ప్రారంభంలో బ్యాటింగ్ చేయడం చాలా కష్టంగా ఉంటుంది. అయితే, పిచ్ పాతబడుతున్న కొద్దీ బ్యాటింగ్ చేయడం ఈజీ అవుతుంది. ఇక్కడ మొదటి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 310 పరుగులు. లార్డ్స్ చరిత్రలో ఇప్పటివరకు 344 పరుగుల కంటే ఎక్కువ లక్ష్యాన్ని ఏ జట్టు కూడా ఛేదించలేదు . అంటే, ఈ పిచ్ బౌలర్లకు ముఖ్యంగా పేసర్లకు కొంత అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. అయినా, బ్యాట్స్‌మెన్‌లు నిలబడితే భారీ స్కోర్లు చేసే అవకాశం లేకపోలేదు.





## లార్డ్స్‌లో శుభమన్ గిల్ చరిత్ర సృష్టిస్తారా ?

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే మూడో టెస్ట్ మ్యాచ్ జూలై 10న మొదలవుతుంది. ఈ మ్యాచ్ క్రికెట్ మక్కాగా పిలుచుకునే లార్డ్స్ మైదానంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ గెలిచిన జట్టు సిరీస్‌లో పైచేయి సాధిస్తుంది కాబట్టి, రెండు జట్లకు ఈ మ్యాచ్ చాలా ముఖ్యం. మొదటి టెస్ట్‌లో ఇంగ్లాండ్ 5 వికెట్లతో గెలిచింది. కానీ రెండో టెస్ట్‌లో టీమిండియా ఇంగ్లాండ్‌ను 336 పరుగుల భారీ తేడాతో ఓడించి కొత్త రికార్డు సృష్టించింది. ఇప్పుడు రెండు జట్లు మూడో మ్యాచ్ కోసం రెడీ అవుతున్నాయి. లార్డ్స్‌లో మ్యాచ్ జరుగుతుంది కాబట్టి తామే గెలుస్తామని ఇంగ్లాండ్ టీమ్ నమ్మకంతో ఉంది. ఎందుకంటే, ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు కేవలం మూడు సార్లు మాత్రమే గెలిచింది. 1932నుంచి లార్డ్స్‌లో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతున్నా ఇప్పటివరకు మూడు విజయాలే వచ్చాయి. లార్డ్స్ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు 19 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌లలో గెలిచింది, 4 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. మిగిలిన 12 మ్యాచ్‌లలో భారత జట్టు ఓడిపోయింది. ఈ గణాంకాలను చూస్తే లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ గెలవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు అనిపిస్తుంది.

## వింబుల్డన్‌లో మెరిసిన కోహ్లీ, అనుష్క

క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న విరాట్ కోహ్లీ, బాలీవుడ్ స్టార్ అనుష్క శర్మ దంపతులు ఇప్పుడు టెన్నిస్ అభిమానులను కూడా ఆకట్టుకుంటున్నారు. ఇటీవల లండన్‌లోని వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్ 1 టెన్నిస్ ప్లేయర్ నోవాక్ జొకోవిచ్ ఆడిన మ్యాచ్‌ను వీక్షించడానికి వారు హాజరయ్యారు. జొకోవిచ్‌కి మద్దతుగా రాయల్ బాక్స్‌లో కూర్చున్న విరుష్క దంపతుల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.వింబుల్డన్ 2025లో భాగంగా జరిగిన రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో నోవాక్ జొకోవిచ్ ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్‌తో తలపడ్డాడు. ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. జొకోవిచ్ మొదటి సెట్‌ను 1-6తో కోల్పోయినప్పటికీ, ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుని తదుపరి మూడు సెట్లను 6-4, 6-4, 6-4తో గెలిచి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. ఈ అద్భుతమైన విజయాన్ని విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ ఎంతో ఉత్సాహంగా వీక్షించారు.విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వారి స్టైలిష్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కోహ్లీ టాన్ బ్రౌన్ బ్లేజర్, తెల్ల షర్ట్, నమూనా గ్రే టైతో డ్యాపర్‌గా కనిపించాడు. అనుష్క శర్మ తెల్లటి బ్లేజర్‌తో, సింపుల్ మేకప్‌తో ఎలిగెంట్‌గా మెరిసింది. వారిద్దరూ వింబుల్డన్ వాతావరణానికి తగ్గట్టుగా సాంప్రదాయ దుస్తులలో వచ్చి అందరి ప్రశంసలు పొందారు. జొకోవిచ్ విజయం పట్ల విరాట్ కోహ్లీ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ కూడా పెట్టాడు. "ఎంత అద్భుతమైన మ్యాచ్. గ్లాడియేటర్‌కు ఎప్పటిలాగే ఇది సులభమైన పని" అని జొకోవిచ్‌ను ఉద్దేశించి రాశాడు. ఈ వ్యాఖ్యలు జొకోవిచ్‌తో కోహ్లీకి ఉన్న స్నేహబంధాన్ని, అతని ఆట పట్ల ఉన్న అభిమానాన్ని తెలియజేస్తున్నాయి. కాగా, విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వింబుల్డన్‌కు రావడం ఇదే మొదటిసారి కాదు. పదేళ్ల క్రితం 2015లో కూడా ఈ జంట ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను వీక్షించారు.అప్పటి,ఇప్పటి ఫోటోలను పోలుస్తూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. విరాట్ కోహ్లీ టెస్ట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, తన కుటుంబంతో గడపడానికి లండన్‌లో ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సాయిపల్లవి

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఏక్ దిన్. ఈ సినిమాతో స్టార్ నటి సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ- ఇస్తుండగా.. సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఈ సినిమాను నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాను ఆమిర్‌ఖాన్‌తో పాటు- బాలీవుడ్ అగ్ర నిర్మాత మన్సూర్ ఖాన్ నిర్మిస్తున్నాడు. ఆమిర్‌ఖాన్ - మన్సూర్ ఖాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత ఈ సినిమాతో మళ్లీ కలుస్తున్నారు. వీరిద్దరి కలయికలో 2008లో వచ్చిన 'జానే తూ... యా జానే నా' చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది.



## నటి విద్యాబాలన్ ఆరోగ్య సీక్రెట్

### డైట్ ప్లాన్ అనుసరించి బరువు తగ్గా


ప్రతి ఒక్క హీరోయిన్ శరీర ఆకృతి విషయంలో చాలా అంటే చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. అందంగా కనిపించడం కోసం జిమ్‌లో గంటల తరబడి వర్కౌంట్‌లు చేస్తారు. అయితే బరువు తగ్గాలంటే జిమ్, వ్యాయామం, కఠినమైన డైట్‌లు తప్పనిసరి అన్న భావనకు బాలీవుడ్ నటి విద్యా బాలన్ ఓ కొత్త కోణాన్ని చూపించారు. 46 ఏళ్ల విద్యా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశ మవుతున్నాయి. కెరీర్ ఆరంభం నుంచి తన శరీర తీరుపై విమర్శలు ఎదుర్కొన్న విద్యా, ఎన్నో డైట్‌లు, జిమ్ సెషన్లు -ట్రై చేసినా అవి తాత్కాలిక ఫలితాలే ఇచ్చాయని గుర్తుచేశారు. కానీ ఆమె అసలు మార్పు మాత్రం జిమ్ మానేశాకే వచ్చిందని వెల్లడించారు. 'నాకు బరువు పెరగడానికి అసలు కారణం కొవ్వు కాదు. అది ఇన్‌ఫ్లమేషన్ (శరీరంలోని వాపు) అని చెన్నైకి చెందిన 'అముర' అనే న్యూట్రిషన్ గ్రూప్ చెప్పారు. ఆ సంస్థ సూచించిన విశిష్టమైన డైట్ ప్లాన్ అనుసరించడంతో, బరువు క్రమంగా తగ్గిపోయింది. అంతేకాదు, ఈ డైట్‌తోపాటు- నన్ను ఏడాది పాటు వ్యాయామం చేయొద్దని సూచించారు. నేను వర్కౌట్ చేయకుండా, జిమ్‌కి కూడా వెళ్లకుండా బరువు తగ్గాను. ఇప్పుడు ఎవరైనా నన్ను చూస్తే.. ఎంత స్లిమ్ అయిపోయావ్ అంటు-న్నారు. నేను పాటించిన డైట్ విధానం అందరికీ సరిపోదు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా ఉంటు-ంది. అందుకే శరీర అవసరాలు గౌరవించాలి' అంటూ తన అనుభవాన్ని పంచుకుంది.



## యూఎస్‌లో అట్లీ, అల్లు అర్జున్ సినిమా

### విలన్‌గా హాలీవుడ్ నటుడువిల్ స్మిత్ అంటూ ప్రచారం

పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురు చూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ- చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.



Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.